# మహిళా -ఐసిటి

## సవాళ్ళు - సాధన

**మహిళా పారిశ్రామిక, వ్యాపారవేత్తల తయారీలో ఐసిటి సమర్ధవంతమైన పాత్ర**

(మాడ్యూల్ సి2)

ఐక్యరాజ్యసమితి
ఎపిసిఐసిటీ - ఎస్ప్యాప్

(మాడ్యూల్ సి2)

# మహిళలు-ఐసిటి

## పరిమితులు-హద్దులు-చొరవ

## సవాళ్లు-సాధన

## మహిళా పారిశ్రామిక, వ్యాపారవేత్తల తయారీలో ఐసిటి సమర్థవంతమైన పాత్ర

ఐక్యరాజ్యసమితి

ఎపిసిఐసిటి-ఎస్కాప్

## మాడ్యూల్ సి2 :

## మహిళా పారిశ్రామిక, వ్యాపారవేత్తల తయారీలో ఐసిటి సమర్థవంతమైన పాత్ర (లేక) శక్తివంతమైన పాత్ర

క్రియేటివ్ కామన్స్ అట్రిబ్యూషన్ 4.0 ఇంటర్నేషనల్ లైసెన్స్ కింద విడుదల చేసిన పత్రం ఇది. ఈ లైసెన్సుకాపీని చూడాలంటే http://creativecommons.org/licences/by/4.0/. సందర్శించండి.

ఇందులో వెలువరించిన అభిప్రాయాలు, గణాంకాలు, అంచనాలు ఆయా రచయితల వ్యక్తిగతమైనవి. ఐక్యరాజ్యసమితి అనుమతితోనే వాటిని పొందుపరిచారని విశ్వసించాల్సిన అవసరం లేదు.

ఈ పత్రంలో ప్రకటించిన ఆయా వ్యక్తుల హోదాలు, పత్రంలో వారు ప్రకటించిన అభిప్రాయాలు ఐక్యరాజ్యసమితి సచివాలయం లేదా ఏదైనా దేశం లేదా ప్రాంతం లేదా నగరం లేదా ప్రదేశానికి, అధికారులు లేదా ప్రాంతీయ, భౌగోళిక సరిహద్దులు పరిమితులకు లోబడినవి కావు.

ఇందులో ప్రస్తావనకు వచ్చిన సంస్థల పేర్లు, వాణిజ్య ఉత్పత్తులు కూడా ఐక్యరాజ్యసమితి అనుమతికి లోబడినవి కావు.

### సంప్రదించండి:

United Nations Asian and Pacific Training Center for Information and Communication Technology for Development (UN-APCICT/ESCAP)

5 th Floor, G-Tower, 175 Art Centre Daero, Yeonsu-gu, Incheon, Republic of Korea
Tel : +82 32 458 6650
FaX : +82 32 458 6691/2
E-mail : info@unapcict.org
http : /www.unapcict.org

Copyright UN-APCICT/ESCAP 2016

ISBN : (to be added)

Design and Layout : Scand-Media Corp., Ltd., and Mr. Lowil Espada

Printed in : Republic in Korea

## ముందుమాట

మహిళల్లో పారిశ్రామిక, వ్యాపార ధోరణులు సానుకూల సామాజిక పరివర్తనకు మౌలిక శక్తి. మహిళా పారిశ్రామిక వ్యాపారవేత్తల్లో చాలా మంది నవ్యంగా ఆలోచించడంతో పాటు ఎలాంటి అవరోధాలనైనా దీటుగా ఎదుర్కొనేందుకు, జీవితకాలం అభ్యాసం చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నారు. వారి గెలుపు ప్రభావం సమాజంపై బహుముఖీనంగా ఉంటుంది. పిల్లల ఆరోగ్యం, విద్యారంగాల్లో గృహసంబంధిత పొదుపు, పెట్టుబడులు పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరిగేందుకు తద్వారా జాతీయ జిడిపి మరింతగా పెరిగేందుకు దోహదపడుతుంది.

ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఆరోగ్యం, విద్యా విభాగాల్లో లింగవ్యత్యాసం కొంతమేరకు తగ్గినప్పటికీ ఆర్థిక అవకాశాల్లో -కార్మికశక్తిలో భాగం, తక్కువ వేతనాలు, ప్రమాదరకమైన వృత్తులు, ఆర్థిక/రుణ అవకాశాల పరిమితులులో మాత్రం పురుషుల కన్నా స్త్రీలు వెనుకబడే ఉన్నారు.

ప్రస్తుత, భవిష్యత్ తరాలకు సుస్థిరమైన ఆర్థిక, సామాజిక, పర్యావరణపరమైన అభివృద్ధిని అందించాలన్నది సుస్థిర అభివృద్ధి సాధన కోసం రూపొందించిన 2030 అజెండా కీలక లక్ష్యం. గత 20 సంవత్సరాల కాలంలో లింగవ్యత్యాసంలో చెప్పుకోదగ్గ మార్పు ఏదీ లేకపోయినా ఆసియా, పసిఫిక్ ప్రాంతంలో ఈ లక్ష్య సాధన మరింత సవాలుతో కూడుకున్నదే. అసమానతలు ఆర్థిక చలనశీలత, సామాజిక అనుసంధానం, పర్యావరణ స్థిరత్వ సాధనకు అవరోధంగా ఉన్నాయి. సమాజంలో లోతుగా పాతుకుపోయిన ఈ అసమానతలను తొలగించాలంటే పేదరికం మూలాలను, వివక్షను రూపుమాపేందుకు, సామాజిక దాడులకు అవకాశం గల వర్గానికి భద్రత కల్పించేందుకు కృషి చేయాలి. అభివృద్ధితో ముడిపడి ఉన్న అన్ని విభాగాల్లోను అవకాశాలు మెరుగుపరచాలంటే శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాలు, నవకల్పనలు, సమాచార సాంకేతిక పరిజ్ఞానం (ఐసిటి) విస్తృతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది.

సమాజంలోని కొన్ని వర్గాలు ఐసిటి అందుబాటులో లేని కారణంగా నష్టపోతున్న మాట వాస్తవమే అయినప్పటికీ సామాజిక-ఆర్థికాభివృద్ధి, సామాజిక భాగస్వామ్యం, సాధికారికత సాధనకు ఐసిటిని సమర్థవంతమైన సాధనంగా ఉపయోగించుకోవాలి. మహిళా వ్యాపారవేత్తలకు వ్యాపారాల నిర్వహణలో మౌలిక పరిజ్ఞానం కల్పించేందుకు, ఐసిటి నైపుణ్యాలను అలవరిచేందుకు, ఆన్‌లైన్ వనరులు అందుబాటులోకి తెచ్చేందుకు అభివృద్ధి సాధనకు ఐసిటి వినియోగాన్ని ప్రోత్సహిస్తున్న ఆసియా పసిఫిక్ శిక్షణ సంస్థ (ఎపిసిఐసిటి) మహిళలు మరియు ఐసిటి ఫ్రాంటియెర్ ఇనీషియేటివ్ (వైఫై) పేరిట ఒక కార్యక్రమం చేపట్టింది. మహిళల పురోగతికి అవరోధంగా ఉన్న వ్యవస్థాత్మకమైన అంశాలను పరిష్కరించేందుకు అనుకూలమైన విధానాల రూపకల్పనను కూడా ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తోంది.

మహిళల్లో పరిపూర్ణమైన సుసంపన్నత, ఆర్థిక పురోభివృద్ధి సాధనకు అవసరమైన ఐసిటి నైపుణ్యాలు, పారిశ్రామిక పరిజ్ఞానం కల్పనకు అనుగుణంగా ఈ వైఫై మాడ్యూల్స్ ఉన్నాయి. అందరికీ సమానావకాశాలు, సమాన ప్రయోజనాలు గల సమ్మిళిత, సుస్థిర భవిష్యత్తును అందించడంలో ఈ వైఫై ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది.

హ్యూన్-సుక్ రీ
సంచాలకులు
యుఎన్-ఎపిసిఐసిటి/ఇఎస్‌సిఏపి

## మాడ్యూల్ గురించి...

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, పారిశ్రామిక ధోరణులకు సంబంధించిన కీలక అంశాలను పరిచయం చేయడం ఈ మాడ్యూల్ ప్రాథమిక లక్ష్యం. ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల, వారిలోని ఔత్సాహిక పారిశ్రామిక ధోరణుల్లో అంతర్జాతీయ, ప్రాంతీయ ప్రతిపత్తిని తెలియచేయడంతో పాటు వారి పురోభివృద్ధికి అవరోధాలు, ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల తయారీలో ఐసిటి పాత్రను కూడా వివరించడంపై ఈ మాడ్యూల్ దృష్టి కేంద్రీకరించింది.

ఈ మాడ్యూల్‌లో మూడు విభాగాలున్నాయి. పలు వాస్తవిక అంతర్జాతీయ ఉదాహరణలు, కేస్ స్టడీల మద్దతుతో కీలక ధోరణులను వివరించడానికి ప్రయత్నం జరిగింది. ప్రతీ విభాగం పరస్పర అనుసంధానంతో కూడిన అభ్యాసంతో ముగుస్తుంది. ఇప్పటికే పారిశ్రామికవేత్తలుగా మారిన మహిళలతో పాటు ఔత్సాహిక పారిశ్రామికులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, స్వచ్ఛందసంస్థలు, విధాన రూపకర్తలు, ప్రభుత్వ అధికారులు, ఇదే తరహా ఆలోచనా ధోరణులు గలవారందరూ ఈ మాడ్యూల్‌కు టార్గెట్ ఆడియెన్స్.

ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు పారిశ్రామిక ధోరణుల్లో శిక్షణ ఇచ్చేందుకు ట్రెయినర్లకు సూచనలు చివరిలో పొందుపరచడంతో పాటు స్థానిక భాషల్లో ఈ మాడ్యూల్‌ను తయారుచేయించేందుకు ఏర్పాట్లు జరిగాయి.

**అభ్యాసానంతర ఫలితం**

ఈ మాడ్యూల్ పూర్తయ్యే సమయానికి అభ్యాసకునికి ఈ అంశాలపై అవగాహన కలుగుతుంది.

1. మహిళల్లో ఔత్సాహిక పారిశ్రామిక ధోరణులను ప్రోత్సహించడం మహిళా సాధికారికతకు ఏ విధంగా దోహదపడుతుంది
2. ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల ముందున్న అవరోధాలేమిటి, వారికి అనుకూలమైన వాతావరణం కల్పించడం
3. మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధిలో ఐసిటి పాత్రపై అవగాహన

ప్రస్తుత మహిళా పారిశ్రామికవేత్తలతో పాటు పారిశ్రామికవేత్తలుగా మారాలన్న ఆసక్తి గల వారందరూ ఈ మాడ్యూల్‌కు ప్రధాన అభ్యాసకులు. ఐసిటిపై ఇప్పటికే అవగాహన ఉండి, తమ రోజువారీ కార్యకలాపాల్లో (ఎదుటి వారితో సంప్రదించడం, టెక్స్ట్ మెసేజ్‌లు లేదా కస్టమర్లకు ఇమెయిల్ సందేశాలు పంపడం) ఐసిటిని ఉపయోగించుకునే వారితో పాటు ప్రస్తుతం ఐసిటిని అడ్వాన్స్‌డ్ విధుల్లో వినియోగించకపోయినప్పటికీ అలా ఉపయోగించుకునేందుకు ఆసక్తి గల వారు (ఉదాహరణకి ఉత్పత్తుల విక్రయం, మార్కెటింగ్, ఆన్‌లైన్‌సేవలు) ఈ మాడ్యూల్ ద్వారా ప్రయోజనం పొందుతారు. అంతే కాదు, ఐసిటిని ఉపయోగించని వారికి కూడా మౌలిక, సార్వత్రికపరమైన అంశాలకు సంబంధించిన అవగాహన కల్పిస్తుంది.

అభ్యాసకులకు చైతన్యం, పరిజ్ఞానం కల్పించడంతో పాటు వారికి వాస్తవికమైన అనుభవం అందుబాటులోకి తెచ్చేందుకు కూడా మాడ్యూల్‌లో అవకాశం ఉంది. తాము నేర్చుకున్న అంశాలు వ్యాపారాల్లో ఉపయోగించుకునేందుకు అవసరమైన ప్రయోగాలు కూడా ఈ మాడ్యూల్ అందుబాటులో ఉంచుతుంది.

## ప్రధాన ప్రేక్షకులు

మహిళా పారిశ్రామికవేత్తలుగా రాణించడానికి అవకాశం గల వారు, ప్రారంభ దశలోని మహిళా పారిశ్రామికవేత్తలు, విధాన రూపకర్తలు, ప్రభుత్వ అధికారులు, కమ్యూనిటీ, ఆర్గనైజర్స్.

## సమయం

6 గంటలు/ఒక రోజు శిక్షణ

## ధన్యవాదాలు

ఈ మాడ్యూల్ తయారుచేయడానికి ఎంతో విలువైన సమాచారం అందించిన వారు, శిక్షణ కంటెంట్‌ను పలు దఫాలుగా రివ్యూ చేయడంలో సహకరించిన వారు, ఇతర భాగస్వాములందరికీ ఎపిసిఐసిటి కృతజ్ఞతలు తెలుపుతోంది. పాకిస్తాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఐసిటి ఫర్ డెవలప్‌మెంట్ (పిఐఐడి), కెరీర్ ఎగ్జిక్యూటివ్ సర్వీస్ బోర్డు (సిఇఎస్‌బి), ఫిలిప్పీన్స్, వివిధ సంప్రదింపుల సమావేశాలు, నిపుణుల బృందం సమావేశాలు, వర్క్‌షాపులు, ఫీల్డ్ టెస్ట్‌ల్లో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు. మాడ్యూల్ రూపకల్పనలో సహాయం అందించిన ఫాహిమ్‌హుస్సేన్, మరియా జానితా ఆర్.మకాపాగల్, ఉషారాణి వ్యాసులురెడ్డి, సయూరీ కోకో ఒకాడా, జానకీ శ్రీనివాసన్‌లకు ప్రత్యేక ప్రశంసలు. మాడ్యూల్‌ను ఎడిట్ చేసిన క్రిస్టిన్ అపికుల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు.

# కృతజ్ఞతలు

ఈ శిక్షణ సరంజామాపై బహుళ దశల్లో సమీక్షలో పాల్గొన్న, దీంతోపాటు ఈ పర్వికను రూపొందించడం కోసం అమూల్యమైన సంసిద్ధక సామగ్రి అందించిన భాగస్వాములందరికీ ఏపిసీఐసీటీ కృతజ్ఞతలు తెలుపుతోంది. అలాగే పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఐసీటీఎస్ ఫర్ డెవలప్‌మెంట్, ఫిలిప్పైన్స్‌కు చెనిదిన కేరీర్ ఎగ్జిక్యూటివ్ సర్వీస్ బోర్డు లకూ ధన్యవాదాలు తెలియజేస్తున్నం. అంతేకాకుండా సంప్రదింపుల సమావేశాలు, నిపుణుల బృందం సమావేశాలు, సదస్సులు, క్షేత్రస్థాయి ప్రయోగాలు తదితరాల్లో పాలుపంచుకున్న భాగస్వాములకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ పర్వికకు సంపూర్ణ స్వరూపం ఇవ్వడంలో ఫాహీమ్ హుసేన్, మరియా జానిటా ఆర్.మకపాగల్, ఉషారాణి వ్యాసులురెడ్డి, సయూరి కొక్కో ఒకాడా, జానకి శ్రీనివాసన్ ఎంతగానో సహకరించారు. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాం. అలాగే ఈ పర్వికకు క్రిస్టీన్ ఎపికుల్ తన సంపాదకత్వంలో అద్భుతంగా తీర్చిదిద్దినందుకు ధన్యవాదాలు.

వైపై - మాడ్యూల్ ను తెలుగు భాషలోకి తీసుకురావడానికి కీలకపాత్ర వహించిన ఆచార్య వి. దుర్గాభవానిగారు, ఉపకులపతి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి, ఆంధ్రప్రదేశ్, భారతదేశం వారికి ఆచార్య పి. విజయలక్ష్మి, కమ్యూనికేషన్, జర్నలిజం శాఖవారికి ధన్యవాదాలు. ఈ మాడ్యూల్‌ను సమీక్షించిన డా॥ టి. శోభారాణి, డా. వై. సుభాషిణీలకు కృతజ్ఞతలు.

## భారతదేశంలో వైపై టీమ్

**ఆచార్య ఉషారాణి వ్యాసులురెడ్డి**

**ఆచార్య వి. దుర్గాభవాని,**
కమ్యూనికేషన్, జర్నలిజం శాఖ, శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం

**ఆచార్య పి. విజయలక్ష్మి,**
కమ్యూనికేషన్, జర్నలిజం శాఖ, శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం

## సంక్షిప్త పదాల జాబితా

| | |
|---|---|
| **ఎపిసిఐసిటి** | అభివృద్ధికారక ఆసియా పసిఫిక్ సమాచారసాంకేతిక పరిజ్ఞాన శిక్షణ కేంద్రం (ఐక్యరాజ్యసమితి) |
| **సి1** | వైఫై కీలక సమాచారం- మాడ్యూల్ సి1: మహిళలసాధికారికత, ఎస్‌డిజిలు మరియు ఐసిటి |
| **సి 2** | వైఫై కీలక సమాచారం- మాడ్యూల్ సి2: మహిళావ్యాపారవేత్తలకు ఉత్తేజశక్తిగా ఐసిటి |
| **సిఇఒ** | ప్రధాన కార్యనిర్వహణాధికారి |
| **సిఎఫ్‌ఎ** | ఆఫ్రికన్ ఫైనాన్షియల్ కమ్యూనిటీ |
| **ఎస్కాప్** | ఆసియా, పసిఫిక్ ఆర్థిక, సామాజిక కమిషన్ (ఐక్యరాజ్యసమితి) |
| **జిడిపి** | స్థూల దేశీయోత్పత్తి |
| **జిఇడిఐ** | గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ |
| **ఐసిటి** | సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీ |
| **ఐఎఫ్‌సి** | ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ |
| **మాస్** | మహిళా అభివృద్ధి మత్తు సంరక్షణ సంస్థ |
| **ఎండిజి** | సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలు |
| **ఒఇసిడి** | ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థ |
| **ఎస్‌డిజి** | సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు |
| **స్టెమ్** | శాస్త్ర, సాంకేతిక ఇంజనీరింగ్, గణితం |
| **యుఎన్** | ఐక్యరాజ్యసమితి |
| **యునిడోపి** | ఐక్యరాజ్యసమితి పారిశ్రామికాభివృద్ధి సంస్థ |
| **డబ్ల్యు1** | వైఫై మహిళా పారిశ్రామికుల ట్రాక్- మాడ్యూల్ డబ్ల్యు1: ఐసిటి ఆధారంగా వ్యాపార ప్రణాళిక |
| **డబ్ల్యు2** | వైఫై మహిళా పారిశ్రామికుల ట్రాక్-మాడ్యూల్ డబ్ల్యు2: ఐసిటి ఆధారంగా వ్యాపార నిర్వహణ |
| **వైఫై** | విమెన్ అండ్ ఐసిటి ఫ్రాంటియెర్ ఇనీషియేటివ్ |
| **ఎఫ్ఎడి** | ఆహార్, వ్యవసాయ సంస్థ (ఐక్యరాజ్యసమితి) |
| **జిఎస్ఎమ్ఎ** | మొబైల్ ఆపరేటర్ల అంతర్జాతీయ సంఘం |
| **ఐటియు** | అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ సంఘం |
| **పి.ఎస్ఐ** | అంతర్జాతీయ ప్రజాసేవలు |
| **ఎస్ఎమ్ఎస్** | సంక్షిప్త సందేశ సేవలు |
| **యుఎన్‌డిపి** | ఐక్యరాజ్యసమితి అభివృద్ధి ప్రణాళిక |
| **యునెస్కో** | ఐక్యరాజ్యసమితి శాస్త్ర సాంకేతిక విద్యా సంస్థ |

## విషయ సూచిక

**ముందుమాట**

**మాడ్యూల్ గురించి**

**ధన్యవాదాలు కృతజ్ఞతలు**

**సంక్షిప్త పదాల జాబితా**

**I. ప్రవేశిక**

**II. మహిళాసాధికారికత మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్**

2.1. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అంటే ఏమిటి?

2.2. ఎంటర్‌ప్రెన్యూర్‌లు ఎవరు?

2.3. వర్తమాన కాలపు మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌లు ఎవరు?

2.4. మహిళా సాధికారికత సాధనలో మహిళా పారిశ్రామికవేత్తలు ఏ విధంగా సహాయపడగలరు?

2.4.1. మహిళల ఆర్థిక సాధికారికత మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్

2.4.2. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు సమాజం

కేస్ స్టడీ 1. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ద్వారా సాధికారికత

2.4.3. నాయకత్వానికి ప్రోత్సాహం

**III. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌లకు అవరోధాలు, సహాయకారులు**

3.1. సామాజిక, సాంస్కృతిక అంశాలు

3.1.1. అవరోధాలు

ప్రతికూల సామాజిక-సాంస్కృతిక అంశాలు

3.1.2. సహాయకారులు

దేశీయ, ప్రాంతీయమైన సవాళ్ళు

3.2. విధాన, నియంత్రణ వాతావరణం

3.2.1 అవరోధాలు

సానుకూల వాతావరణకల్పనకు విధానాలు, నియంత్రణల లోటు

3.2.2. సహాయకారులు

విధానపరమైన ప్రాధాన్యతలు, రూపకల్పన

అధికారిక వ్యూహాల మధ్య సమన్వయం

ప్రస్తుతం అమలులో ఉన్న పర్యవేక్షణ, మూల్యాంకన విధానం

3.3. ఆర్థిక సహాయం, రుణ పరపతి

3.3.1. అవరోధాలు, ఆర్థిక వనరులు, రుణాలు అందుబాటులో లేకపోవడం

3.3.2. సహాయకారులు, ఎంటర్‌ప్రెన్యూర్లకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు, నియంత్రణ యంత్రాంగం

లింగవివక్ష లేని ప్రభుత్వ విధానాలు, నియంత్రణ యంత్రాంగం

కేస్ స్టడీ 2. అవరోధాల ఛేదన, మార్గదర్శిగా పురోగమనం

3.4. సామర్థ్యాల అభివృద్ధి

3.4.1. అవరోధాలు

అసమర్థ సామర్థ్యాల అభివృద్ధి సాధనాలు

3.4.2. సహాయకారులు

అనుకూలమైన సామర్థ్యాల అభివృద్ధి

లింగసమానత్వం, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ గల న్యాయబద్ధమైన పాఠ్యాంశాలు

IV. **మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు ఐసిటి**

4.1. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు మద్దతు ఇచ్చే వేదికగా ఐసిటి

4.1.1. ఐసిటి అనుసంధానంతో ఆర్థిక సహాయం అందుబాటు

మొబైల్ బ్యాంకింగ్

కేస్ స్టడీ 3: ఐసిటిని ఉపయోగించి సత్వర ఆర్థిక సహాయం

క్రౌడ్ ఫండింగ్

4.1.2. వ్యాపార కమ్యూనికేషన్లకు ఐసిటి

4.1.3. రాజకీయ భాగస్వామ్యానికి ఐసిటి

4.2.ఐసిటి ఆధారిత పరిశ్రమలు

4.3. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు ఐసిటిలో అవరోధాలు

4.3.1. విద్య లేకపోవడం

4.3.2. అందుబాటుపరంగా సవాళ్ళు

4.3.3. అప్లికేషన్లలో ఏకీకరణ లోపం మరియు సరైన కంటెంట్ లోపం

4.3.4. ఐసిటి వినియోగంలో భిన్న విధానాలు

4.3.5. ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ఇబ్బందులు

4.4. ఐసిటికి సహకార అంశాలు

4.4.1. మానవపరమైన కోణం

4.4.2. ఐసిటి వినియోగానికి సురక్షితమైన ప్రదేశం

4.4.3. సహాయకారి అయ్యే విధాన, నియంత్రణ వాతావరణం

4.4.4. అందుబాటులోకి వస్తున్న అవకాశాలు, నవకల్పనలు

V. **సంగ్రహం ఉపసంహారం**

ఫిగర్ 1 : మహిళల్లో వయస్సు, సంఘటితత్వం, ప్రాతంవారీగా తొలిదశ స్థాయి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కార్యకలాపాలు.

చిహ్నాల (ఐకాన్లు) జాబితా

కీలక సందేశాలు

ప్రశ్నలు

కేస్ స్టడీ

చేయాల్సినవి

మీకు మీరే పరీక్షించుకోండి

## కేస్ స్టడీల జాబితా

కేస్ స్టడీ 1 - ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ద్వారా సాధికారికత

2 - అవరోధాలను అడ్డుకునే మార్గనిరేదశకత్వం

3 - ఐసిటి ద్వారా ఆర్థిక సహాయం

# I. ప్రవేశిక

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు సంబంధించిన కీలకాంశాలు ప్రత్యేకించి మహిళా వ్యాపార, పారిశ్రామికవేత్తలు, మరింత ప్రత్యేకించి ఐటికి సంబంధించిన అంశాలు పరిచయం చేయడం ఈ మాడ్యూల్ లక్ష్యం.

- మహిళా వ్యాపార, పారిశ్రామికవేత్తల ప్రాంతీయ, అంతర్జాతీయ హోదాకు సంబంధించిన ముఖ్యాంశాలు
- ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, మహిళా సాధికారత మధ్యన గల అనుసంధానంపై అన్వేషణ
- మహిళా వ్యాపార, పారిశ్రామికవేత్తలు ఎదుర్కొంటున్న పలు అవరోధాలు, సహాయక అంశాలను గుర్తించి వాటిని వివరించడం
- మహిళా వ్యాపార, పారిశ్రామికవేత్తల అభివృద్ధిలో ఐసిటి పాత్ర వివరణ

ఈ మాడ్యూల్‌లో మూడు విభాగాలున్నాయి. ఆ మూడింటిలోనూ మహిళా వ్యాపార, పారిశ్రామికవేత్తలకు సంబంధించిన కీలక సూత్రావళి, ప్రపంచ స్థాయిలో వాస్తవిక ఉదాహరణలు, కేస్ స్టడీలు ఉన్నాయి. ప్రతీ విభాగం సంప్రదింపులతో కూడిన అభ్యాసాలతో ముగుస్తుంది.

## అధ్యాయం/ప్రకరణం

సెక్షన్ II **"ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్"** మరియు **"ఎంటర్‌ప్రెన్యూర్"** పదాల నిర్వచనాలతో ప్రారంభం అవుతుంది. ఆసియా, పసిఫిక్ ప్రాంతంలోను, ప్రపంచంలోను మహిళా వ్యాపార, పారిశ్రామికవేత్తల హోదాకు సంబంధించిన సంక్షిప్త సమాచారం ఆ తర్వాత ఉంటుంది. మహిళా సాధికారికత, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, స్థూల సామాజికాభివృద్ధికి సంబంధించిన చర్చతో సెక్షన్ II ముగుస్తుంది.

సెక్షన్ III మహిళా వ్యాపార, పారిశ్రామికవేత్తలు ప్రపంచంలోను, ప్రత్యేకంగా ఆసియా, పసిఫిక్ ప్రాంతంలోను ఎదుర్కొంటున్న ప్రధాన అవరోధాలు, వారికి దోహదకారిగా నిలుస్తున్న అంశాలతో ఉంటుంది. సామాజిక-సాంస్కృతిక వాతావరణం, విధానాలు, రెగ్యులేటరీ యంత్రాంగపరంగాను, ఆర్థిక సహాయం పరంగాను, సామర్థ్యాల అభివృద్ధిపరంగాను ఎదురవుతున్న సవాళ్ళను కూడా చర్చిస్తుంది.

మహిళా పారిశ్రామికులకు మద్దతు అందించే వేదికగాను, వారి కార్యకలాపాలకు ప్రాథమిక సోపానంగాను ఐసిటి పాత్రను సెక్షన్ IV చర్చిస్తుంది. సామర్థ్యాల అభివృద్ధి, అప్లికేషన్ డిజైన్, పురుషులు, మహిళల్లో ఐసిటి వినియోగం, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలో అవకాశాల లోటు వంటి కోణాల నుంచి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ధోరణులు పెంచుకునేందుకు ఐసిటిని ఒక సాధనంగా ఉపయోగించుకోవడంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్ళు కూడా ఈ విభాగం వివరిస్తుంది. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో మానవ సమన్వయం, సహాయకారిగా ఉండే విధానపరమైన అంశాలు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు సహాయకారిగా ఐసిటిని వినియోగించుకోవడానికి గల అవకాశాలను ఈ సెక్షన్ చివరిలో చర్చించడం జరిగింది.

## II. మహిళాసాధికారికత మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్

సెక్షన్ II **"ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్"** మరియు **"ఎంటర్‌ప్రెన్యూర్"** పదాల నిర్వచనాలతో ప్రారంభం అవుతుంది. ఆసియా, పసిఫిక్ ప్రాంతంలోను, ప్రపంచంలోను మహిళా వ్యాపార, పారిశ్రామికవేత్తల హోదాకు సంబంధించిన సంక్షిప్త సమాచారం ఆ తర్వాత ఉంటుంది. మహిళా సాధికారికత, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, స్థూల సామాజికాభివృద్ధికి సంబంధించిన చర్చతో సెక్షన్ II ముగుస్తుంది.

**అభ్యాసానంతర ఫలితం**

1. మహిళా సాధికారికతకు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఏ విధంగా దోహదకారి అవుతుందన్న అంశంపై అవగాహన

### 2.1. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అంటే ఏమిటి?

ఒక వ్యాపారాన్ని ఉమ్మడిగా ఏర్పాటు చేసేందుకు, లాభదాయకంగా నడిపేందుకు సంసిద్ధత, సామర్థ్యాన్నే ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌గా వ్యవహరించవచ్చు. ఆర్థికంగా లాభసాటిగా ఉండడంతో పాటు అప్పుడప్పుడు సామాజిక ప్రయోజనాలు అందించగలిగే ధోరణిలో రిస్కును ఎదుర్కొనడం, ముందున్న విస్తారమైన అవకాశాలు, సవాళ్ళు అర్థం చేసుకోవడం, ఏదైనా ఒక కొత్తదానిని అభివృద్ధి చేయడం, పాత ఆలోచనలనే కొత్త పంథాలో కార్యరూపంలోకి తీసుకురావడం, అందుబాటులో ఉన్న వనరులన్నింటినీ ఒక్క చోటకు చేర్చేందుకు కొత్త మార్గాలను డిజైన్‌చేయడం వంటివన్నీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌గానే పరిగణనలోకి వస్తాయి. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వైయక్తిక, సామాజిక అభివృద్ధికి దోహదపడడంతో పాటు నిరాదరణకు గురవుతున్న వర్గాలకు సాధికారత కల్పించిందనేందుకు, ఏదైనా దేశానికి లేదా ప్రాంతానికి స్థిరత్వం తీసుకువచ్చిందనేందుకు ఆధారాలున్నాయి.

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ విజయవంతం కావడానికి చక్కని నియంత్రణ వ్యవస్థ, ఆర్థిక, వృత్తిపరమైన మౌలిక వసతులతో కూడిన సానుకూల వాతావరణం వైయక్తికంగాను, సంస్థాగతంగాను నెలకొనడం చాలా అవసరం. ఒకే తరహా ఆలోచనా ధోరణులు, ఒకే రకమైన లక్ష్యాలు, వ్యాపారాభివృద్ధిలో సహకార భాగస్వామ్యాల ద్వారా పరిధి విస్తరణకు అవకాశాల అన్వేషణ, ఆర్థిక సహాయం, చట్టపరమైన మద్దతు, మార్కెట్ వ్యూహాల రూపకల్పన, సమాచార నిర్వహణ, మానవ వనరుల నిర్వహణ, ఉత్పత్తి, అమ్మకాల్లో మద్దతు వంటి అంశాలన్నీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వ్యవస్థలో భాగంగా ఉంటాయి. సమర్థవంతమైన ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వ్యవస్థ ఏదైనా ప్రాథమిక వ్యాపార ప్రయోజనాలకు అనుగుణంగా, పాలనాపరమైన, నియంత్రణాపరమైన అవరోధాలేవీ లేకుండా, పెట్టుబడులకు అనుకూల వాతావరణం కలిగి ఉంటుంది.

---

1. Paula Fernandez, "Enterpreneurship Defined : What It Means to be an Enterprenuer",Business News Daily, 2 March 2016. http://www.businessnewsdaily.com/7275-enterprenuership-defined.html#sthas.dyfV19nf.dpuf, BusinessDictionary.com, "Enterprenuership", http://www.businessdictionary.com/enterprenuership. html#ixzz453QVxG9, Russel S.Sobel "Enterprenuership", in The Concise Encyclopedia of Economics, Library of Economics and Liberty (2007), http://www.econlib.org/library/Encl/Enterprenuership.html/; and Pinchot University, "What is Enterprenueship", http://pinchot.edu/what-is-enterprenuership/.

## 2.2. ఎంటర్‌ప్రెన్యూర్ అంటే ఎవరు?

మార్పునకు సంకేతం ఎంటర్‌ప్రెన్యూర్. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా విలువను జోడించే ఒక కొత్త సంస్థను ఏర్పాటు చేసేందుకు గల అవకాశాలను, కొత్త ఆలోచనా ధోరణులను అన్వేషించే వ్యక్తి ఆమె. చొరవ తీసుకునే ధోరణి, విలువ జోడింపు, కొత్త అవకాశాల గుర్తింపు, అన్వేషణ, ఆర్థిక వనరుల కొరత, రిస్క్‌ను ఎదుర్కొంటూనే కొత్త ఆలోచనలను ఆచరించేందుకు మార్గాల అన్వేషణ ఒక ఎంటర్‌ప్రెన్యూర్ కీలక లక్షణాలు.

**ఎంటర్‌ప్రెన్యూర్ విజయవంతం కావడానికి కొన్ని వ్యక్తిగత లక్షణాలు...**[2]

- ఆసక్తి, సృజనాత్మకత
- ఆత్మవిశ్వాసం
- నాయకత్వం
- రిస్క్ తీసుకునేందుకు సంసిద్ధత
- సమర్థవంతమైన సంభాషణా నైపుణ్యాలు
- జీవితకాల అభ్యాసానికి, ఫీడ్‌బ్యాక్ తెలుసుకునేందుకు సంసిద్ధత
- సహకారం, సమన్వయంపై ఆసక్తి
- కొత్త అవకాశాల గుర్తింపు
- నవ నూతన కల్పనలు ఆవిష్కరించే మనస్తత్వం
- అవరోధాలన్నింటినీ అధిగమించాలన్న దృఢ సంకల్పం

ఆయా ఎంటర్‌ప్రెన్యూర్లు ఏ దశలో అయినా సరే తమ వ్యాపార నిర్వహణలో ఎదురయ్యే సవాళ్ళను దీటుగా ఎదుర్కొనేందుకు ఈ లక్షణాలు సహాయకారిగా నిలుస్తాయి.

ప్రపంచ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పర్యవేక్షణ నివేదిక ఆయా వ్యాపారాల్లో వివిధ దశల ఆధారంగా (ఉదా...కాన్సెప్ట్, స్టార్టప్, గ్రోత్, తదుపరి దశలు) మరియు/లేదా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కార్యకలాపాల్లో వివిధ శ్రేణుల ఆధారంగా (ఉదా...అధిక వృద్ధి, నూతనకల్పన) ఎంటర్‌ప్రెన్యూర్లను వర్గీకరించింది.

గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మానిటర్ విభిన్న వర్గాలకుచెందిన ఈ ఎంటర్‌ప్రెన్యూర్లను (మహిళలు, పురుషులు) వివిధ దేశాల బృందాల ఆధారంగా, వారు సాధించిన ఆర్థిక పురోగతి ఆధారంగా ఉమ్మడిగా విభజించి వర్గీకరించింది.

గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మానిటర్ విశ్లేషణ ఆధారంగా వ్యవసాయాధార రంగాలు అధికంగా ఉండి

2. Russel S.Sobel "Enterpreneurship", in The Concise Encyclopedia of Economics, Library of Economics and Liberty (2007).http://www.econlib.org/library/Encl/Enterprenuership.html/

ఆర్థికాభివృద్ధిలో తొలిదశలో ఉన్న దేశాలను ఫ్యాక్టర్ డ్రివెన్ ఎకానమీలుగా (ఫలితాల ఆధారిత ఆర్థిక వ్యవస్థలు) వర్గీకరించారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన, ఆర్థిక విస్తృతి అధికంగా ఉన్న, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థలు గల, అధిక ఉత్పాదకత గల ఆర్థిక వ్యవస్థలను ఎఫిషియెన్సీ డ్రివెన్ ఎకానమీలుగా (సమర్థత చోదక ఆర్థిక వ్యవస్థలు) వర్గీకరించింది. సంపన్నుల జనాభా అధికంగా ఉండి, నానాటికీ విస్తరిస్తున్న సర్వీస్ సెక్టార్లు గల, నవ్యత ఆధారంగా పురోగమిస్తున్న పారిశ్రామిక రంగాలు గల దేశాలను ఇన్నోవేషన్ డ్రివెన్ ఎకానమీలుగా (నవకల్పనల చోదక ఆర్థిక వ్యవస్థలు)[3] వర్గీకరించింది.

### 2.3. వర్తమాన కాలపు మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఎవరు?

సమకాలీన ఎంటర్‌ప్రెన్యూర్లు -అనుభవజ్ఞులు, ఆశావహులు- ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. ఒకపక్క వారిలో కొన్ని ఉమ్మడి లక్షణాలున్నప్పటికీ మరోవైపు ప్రాంతం, ప్రదేశం, వాతావరణపరంగా ఎదురవుతున్న సవాళ్ళ కోణం నుంచి ఆయా సవాళ్ళను దీటుగా ఎదుర్కొనేందుకు ఆయా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు కొన్ని ప్రత్యేక లక్షణాలు కూడా అవసరం కానున్నాయి. అంతకు మించి లింగవివక్షాపరంగా కూడా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు కొన్ని సమస్యలు, అవకాశాలు కూడా ఎదుర్కొంటున్నారు. వాటిని గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై ఇటీవల జరిగిన ఒక ప్రపంచస్థాయి అధ్యయనం ప్రకారం వర్ధమాన ఎంటర్‌ప్రెన్యూర్లలో అధిక శాతం మంది వర్ధమాన దేశాల్లోనే ఉన్నారు.[4] ఉదాహరణకి మహిళ, పురుష ఎంటర్‌ప్రెన్యూర్ల నిష్పత్తి ఉత్తర ఆఫ్రికా, మధ్యప్రాచ్యంతో పోల్చితే సబ్ సహారా ఆఫ్రికాలో చాలా అధికంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా కొత్త ఎంటర్‌ప్రెన్యూర్‌లు వ్యాపారాలు ప్రారంభించడానికి ఆఫ్రికా, దక్షిణాసియాల్లో లింగసమానత్వం అధికంగా ఉంది. మలేసియా, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, వియత్నాంలలో ప్రారంభ దశ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యకలాపాల్లో పురుషుల కన్నా మహిళలు అధికంగా ఉన్నారు.

ప్రపంచవ్యాప్తంగా మూడింట ఒక వంతు చిన్న, మధ్యతరహా పరిశ్రమలను మహిళలే నడుపుతున్నారని ఐక్యరాజ్యసమితి ఆసియా, పసిఫిక్ ఆర్థిక, సామాజిక కమిషన్ (ఎస్కాప్) ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై రూపొందించిన నివేదిక వెల్లడించింది. అదే ఆగ్నేయాసియా ప్రాంతంలో సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలను నడుపుతున్న వారిలో అధిక శాతం మహిళలేనని కూడా తేల్చి చెప్పింది. ఆసియా-పసిఫిక్ ప్రాంతానికి వస్తే సాపేక్షంగా ప్రవేశానికి తక్కువ అవరోధాలున్న, విలువలో తక్కువే అయినప్పటికీ అత్యధిక పోటీ గల, కార్మికశక్తి అధికంగా అవసరం అయ్యే జీవనాధార వస్తువుల వ్యాపార రంగంలో మహిళలే

3. Donna Kelly and others, Special Report: Women's Enterprenuership (Global Enterprenuership Monitor, 2015). Available from http://grmconsortium.org/report/49281.
4. Ibid

అధికంగా ఉన్నారు. ప్రధానంగా ఆహారం, దుస్తులు, వంటి మౌలిక అవసరాలకు సంబంధించిన విభాగాలు వాటిలో ఉన్నాయి. అయితే తక్కువ పెరుగుదల అవకాశాలున్న ఈ వ్యాపారవిభాగాలు మహిళలు అధిక వృద్ధి గల విభాగాల్లో అడుగు పెట్టడానికి అవరోధంగా ఉన్నాయి. తక్కువ లాభదాయకత, విజయం సాధించలేమన్న భయాల కారణంగా చాలా కేసుల్లో మహిళలు వ్యాపారాలను విస్తరించి అధిక వృద్ధిలోకి అడుగుపెట్టేందుకు విముఖంగా ఉంటున్నారు.

గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మానిటర్ అధ్యయనం ప్రకారం మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ప్రత్యేకించి కెరీర్‌లో తొలిదశలో ఉన్నవారు, అవసరానికి తప్పనిసరి అయిన వారు, కుటుంబజీవనోపాధికి మద్దతు ఇవ్వాలనుకునే వారు, నిరాశలో కొట్టుమిట్టాడుతున్న వారు, వృత్తిపరమైన అవకాశాలు తక్కువగా ఉన్న వారు మాత్రమే ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వైపు మొగ్గు చూపుతున్నారు.[6]

ప్రపంచవ్యాప్తంగా తొలిదశ ఎంటర్‌ప్రెన్యూర్లలో అధిక శాతం మంది 25-34 సంవత్సరాల మధ్య వయస్సులోనే ఉన్నారు. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ప్రత్యేకించి పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన/నవ్యత చోదక ఆర్థిక వ్యవస్థలు (తైవాన్, కొరియా రిపబ్లిక్, జపాన్, సింగపూర్), వర్ధమాన/ఫ్యాక్టర్, సమర్థత చోదక ఆర్థిక వ్యవస్థల్లోని (చైనా, ఇండియా, ఇండోనేసియా, మలేసియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్, వియత్నాం) ధోరణులు ఫిగర్ 1లో ఉన్నాయి. సమర్థతలున్నా కూడా సామాజికకట్టుబాట్లు, నియమాల కారణంగా మహిళలు ఎంటర్‌ప్రెన్యూర్లు కాలేకపోతున్నారు. ఆసియాలో ఆర్థికంగా అభివృద్ధి చెందిన జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా దేశాలలో చిన్న వయసున్న మహిళా పారిశ్రామికవేత్తలను కల్గి ఉన్నారు.

ఒక ఆర్థిక వ్యవస్థ పోటీ సామర్థ్యానికి, ఉత్పాదకతకు తగినన్ని నైపుణ్యాలు గల, నవ్యత్వం వైపు అడుగులు వేయగల విద్యావంతులైన కార్మిక శక్తి అత్యంత కీలకం. సాధారణంగా అన్ని ఖండాల్లోనూ ఎంటర్‌ప్రెన్యూర్లు నాన్ ఎంటర్‌ప్రెన్యూర్ల కన్నా అధిక విద్యావంతులుగా ఉన్నారు. [7] విద్యారంగంలోని ప్రస్తుత వ్యత్యాసాలు మౌలిక, ప్రత్యేక నైపుణ్యాలు అలవరిచే విద్యా విభాగాల వైపు (ఫైనాన్షియల్, ఐసిటి పరిజ్ఞానం) అడుగు వేయడానికి అవరోధంగా నిలిచి వారి వ్యాపారావకాశాలను పరిమితం చేస్తున్నాయి.

5. Ibid: and ESCAP, Fostering Women's enterprenuership in ASEAN: Transforming prospects, transforming societies (Bangkok, 2016)
6. Donna Kelly and others, Special Report: Women's Enterprenuership (Global Enterprenuership Monitor, 2015). Available from http://grmconsortium.org/report/49281.
7. Ibid

**ఫిగర్ 1: మహిళల్లో వయస్సు, సంఘటితత్వం, ప్రాంతం వారీగా తొలిదశ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కార్యకలాపాలు**

మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు (శాతంలో)
ఆఫ్రికా, మధ్యప్రాచ్యం

ఆసియా/ఓషియానా (ఫ్యాక్టర్, సామర్థ్యం ఆధారంగా)
ఆసియా/ఓషియానా (నవకల్పనల ఆధారంగా)

యూరప్ (సామర్థ్యం ఆధారంగా)
యూరప్ (నవకల్పన ఆధారంగా)

లాటిన్ అమెరికా మరియు కారీబియన్
ఉత్తర అమెరికా

మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల వయోపరిమితి

**మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఫిగర్ 12, పి.30.**[8]

8. Global Enterpreneurship Monitor, 2015. Available from http://gemconsotium.org/report/49281

"విద్య, శిక్షణ అమ్మకాల్లో (వ్యాపార) వృద్ధికి, ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యం పెరిగి, నాయకత్వ నైపుణ్యాలు మెరుగు పడడానికి దోహదపడతాయి" అని గోల్డ్‌మాన్ శాచ్ సంస్థ అధ్యయనంలో తేలింది. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో లింగవ్యత్యాసం తొలగిపోయేందుకు కూడా విద్య సహాయకారిగా నిలుస్తుంది. మహిళా, పురుష ఎంటర్‌ప్రెన్యూర్ల వివరాలతో రూపొందించిన గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మానిటర్ పత్రం ప్రకారం ఎంటర్‌ప్రెన్యూర్లలో మూడింట ఒక వంతు మంది పోస్ట్ సెకండరీ లేదా అంతకన్నా పైస్థాయి విద్య అభ్యసించిన వారే.[9]

ఇక వృత్తిపరమైన అంశాల విషయానికి వస్తే అధిక శాతం మంది ఎంటర్‌ప్రెన్యూర్లు ఆయా వ్యాపారాలకు పూర్తి స్థాయి యజమానులే అని తేలింది. ఆసియా, ఆఫ్రికా దేశాల్లోని మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు సంఘటిత యాజమాన్యం కన్నా ఏక యాజమాన్యానికే ప్రాధాన్యం ఇస్తున్నట్టు అధ్యయనాల్లో తేలింది. అయితే సామాజిక కట్టుబాట్ల పరంగా, సాంస్కృతికంగా, చట్టపరంగా మహిళలు వ్యక్తిగతంగా వ్యాపార రంగంలోకి ప్రవేశించేందుకు అర్హులు కాని సందర్భాల్లో సహయాజమాన్యం కీలకం అవుతుంది. అలాంటి వారు పురుషులతో భాగస్వామ్యాలు ఏర్పరచుకోవాల్సి ఉంటుంది.

**తెలుసుకోవాల్సిన అంశాలు...**

మీరు వ్యక్తిగతంగా గాని లేదా మీ తోటివారు అనుసరించిన బాటను బట్టి గాని ఈ కింది అంశాలు పరిశీలించాల్సి ఉంటుంది.

- మీ కమ్యూనిటీలోని ఎంటర్‌ప్రెన్యూర్ల ప్రధాన లక్షణాలేవి?
- వారిలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లున్నారా?
- మహిళ, పురుష ఎంటర్‌ప్రెన్యూర్ల మధ్య వ్యాపారాలు, చొరవల మధ్యన తేడాలేవైనా ఉన్నాయా?
- ప్రాథమికంగా మహిళలు వ్యాపారాలు చేస్తున్న రంగాలేవి?
- వ్యాపారంలో ఏ స్థాయిలో (కాన్సెప్ట్, స్టార్టప్, గ్రోత్ మరియు తదుపరి దశలు) అధికంగా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లున్నారు?
- వయసు, విద్య, సామాజిక-ఆర్థిక చరిత్రను బట్టి స్థానిక మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లను బహుళ బృందాలుగా వర్గీకరించే అవకాశం ఉన్నదా?

### 2.4. మహిళా సాధికారికతకు, అభివృద్ధికి మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఏ విధంగా సహాయపడగలరు?

మహిళాఎంటర్‌ప్రెన్యూర్ల విజయం, ఒక సమాజం లేదా దేశం పరిపూర్ణంగా అభివృద్ధి చెందడం పరస్పరం ముడిపడి ఉన్న అంశాలు. పరస్పర లాభసాటి అయిన ఈ బాంధవ్యానికి సంబంధించిన ప్రధాన కోణాలనుఈ దిగువ విభాగాల్లో పరిశీలిద్దాం.

9. Donna Kelly and others, Special Report: Women's Enterprenuership (Global Enterprenuership Monitor, 2015). Available from http://grmconsortium.org/report/49281.

### 2.4.1. మహిళల ఆర్థిక సాధికారికత, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్

మహిళా సాధికారికతను ప్రోత్సహించడం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధనకు చేయూత అందించడంలో ప్రధాన సాధనంగా పరిగణించవచ్చు. మహిళలు తాము ఆర్జించే ప్రతీ ఒక్క డాలరులోను 90 సెంట్లు కుటుంబ విద్య, ఆరోగ్యం వంటి నిర్మాణాత్మక సామాజిక కార్యకలాపాలకే వినియోగిస్తారని పరిశోధకులు గుర్తించారు. ఇలా చేసే పురుషుల సంఖ్య 30 నుంచి 40 శాతం మాత్రమే ఉంది.[10] ఉపాధికల్పనకు ప్రపంచ స్థాయిలో ఎదురవుతున్న సవాలును పరిగణనలోకి తీసుకుంటే ఆర్థికాభివృద్ధికి, స్థూల అభివృద్ధికి కీలకమైన చోదకశక్తి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అని గుర్తించారు. అందుకే ప్రపంచ జనాభాలో సగం ఉన్న మహిళలను వారు నివశిస్తున్న దేశాల ఆర్థిక కార్యకలాపాల్లో నిర్మాణాత్మకంగా పాల్గొనేందుకు ప్రోత్సహించాలి. ఇందుకు చక్కని సాధనం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్.[11]

ప్రపంచవ్యాప్తంగా ఆర్థికసాధికారికత కలిగిన మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల సంఖ్య పెరుగుతోంది. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు సుస్థిరమైన వృద్ధిని సాధించాలంటే ప్రాంతీయంగా వారికి ఎదురవుతున్న సవాళ్ళను గుర్తించి పరిష్కరించడం అవసరం. ఏ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వెంచర్ అయినా బహుళ దశల్లో సాగే ప్రక్రియ అని నిపుణులు గుర్తించారు. వ్యాపారాలు ప్రారంభించేందుకు ప్రాథమిక సహాయం అందించడంతో పాటు వారికి నిరంతరం అండదండలు అందించే ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం కూడా అత్యంత అవసరం.

**ఉదాహరణ** : సాధారణంగా మారుమూల ప్రాంతాల్లో నివశించే పెరూ జనాభా నిరంతరం ఆర్థిక అవకాశాలకు దూరంగానే ఉంటారు. తమ జీవనోపాధికి వారు చిన్నతరహా సాంప్రదాయిక హస్తకళలపై ఆధారపడతారు. కాని ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు మద్దతు ఇవ్వడానికి, స్థానిక ఎంటర్‌ప్రెన్యూర్లకు అండదండగా నిలవడానికి 2010 సంవత్సరంలో ఏర్పాటైన ఐక్యరాజ్యసమితి సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యసాధన నిధి నుంచి అందిన సహాయంతో వారు, ప్రత్యేకించి అధిక సంఖ్యలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు మరింత మెరుగ్గా హస్తకళా ఉత్పత్తులు తయారుచేసి మార్కెట్ చేయగలుగుతున్నారు. ప్రభుత్వం కూడా ఈ చొరవకు మద్దతు ఇవ్వడంతో స్థానిక సమాజం అధికంగా లాభపడింది.[12]

### 2.4.2. మహిళల ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, సమాజం

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వల్ల మహిళలు తాము నివశిస్తున్న సమాజానికి ఎంతో సహాయపడగలుగుతారు. పలు సామాజిక సవాళ్ళు ఎదుర్కొనే శక్తి లభించడంతో పాటు ఉమ్మడి అభివృద్ధికి గల అవకాశాల నుంచి లబ్ధి పొందే వేదిక కూడా లభిస్తుంది. అంతే కాదు వారు తమ వాక్కును వినిపించడానికి, సవాళ్ళను ఎదుర్కొనే సామర్థ్యం పొందడానికి కూడా వీలు కలుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఎంటర్‌ప్రెన్యూర్లుగానే కావచ్చు లేదా వినియోగదారులుగానే కావచ్చు మహిళలు తాము అందుకుంటున్న ప్రయోజనాలను అవసరంలో ఉన్న వారిని ఆదుకునేందుకు, తమ సమాజం అభివృద్ధికి, కుటుంబానికి మద్దతు ఇచ్చేందుకు, పిల్లలను విద్యావంతులను చేసేందుకే వినియోగించారు. చాలా కేసుల్లో మహిళలకు లభించిన ఆర్థిక స్వేచ్ఛ ఇతర విభాగాల్లో సాధికారికతకు కూడా దోహదపడిందని పరిశోధకులు గుర్తించారు.

---

10. Jackie Vanderberg, "The Global Rise of Women Enterpreneurs", Capital Acumen, Issue 25

11. Donna Kelly and others, Special Report: Women's Enterprenuership (Global Enterprenuership Monitor, 2015). Available from http://grmconsortium.org/report/49281

12. United Nations Industrial Development Organization, "Empowering Women: Fostering Enterpreneurship", undated. Available from https://www.unido.org/fileadmini/user_media_upgrade/we3_do/Topics/Women_and_Youth/Brochure_low_resolution.pdf

మహిళలు నిరాదరణకు గురైన సమాజాల్లో వ్యాపారాల్లో భాగస్వాములు కావడానికి లేదా నవకల్పనలు ఆవిష్కరించేందుకు అవకాశం ఇవ్వడం వల్ల అపరిమిత అవకాశాలకు ద్వారాలు తెరుచుకుంటాయి. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు ప్రోత్సాహం ఇవ్వడం అంటే సామాజిక సోపానంలో పైకి ఎదగడానికి అవకాశం కల్పించడం, వారి సామర్థ్యాలు వెలికి తేవడం, వారి హక్కులకు గుర్తింపు ఇవ్వడం, సొంత కుటుంబాల్లోను, సమాజంలోను, కమ్యూనిటీలోను సంవిధాన నిర్ణయాల్లో భాగస్వాములయ్యేందుకు అవకాశం కల్పించడం. కేస్‌స్టడీ 1లో మహందా మైత్రి జీవిత గాథ ఈ అంశాలన్నింటికీ చక్కని ఉదాహరణ.

### కేస్‌స్టడీ 1.

**ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ద్వారా సాధికారికత**

మహందా మైత్రి మహిళలకు అసలుసిసలైన స్ఫూర్తి. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ద్వారా ఆమె తన జీవనగమనాన్ని మార్చుకున్నారు. భారతదేశంలో కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాం జిల్లాకు చెందిన కపలగుడ్డి వాస్తవ్యురాలైన ఆమె ఎన్నో సంవత్సరాలుగా కుట్టుపని వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

**దోపిడీ గాథ**

సమాజంలోని ప్రాచీన దురాచారం "దేవదాసి" ("భగవంతుని సేవకురాలు") వ్యవస్థకు బలైపోయిన జీవితం ఆమెది. ఈ ఆచారంలో బాలికలను ప్రత్యేకించి పేద కుటుంబాల్లోని వారిని జీవనపర్యంతం దేవాలయాల్లో సేవ చేయడానికి నియోగిస్తారు. వారు వివాహం చేసుకునేందుకు లేదా వేరే చోట పని చేసేందుకు అనుమతించరు. 1980లో ప్రభుత్వం ఈ దురాచారాన్ని నిర్మూలించేందుకు చట్టం చేసినా సమాజంలోని సంపన్నులు, శక్తివంతులైన వర్గాల వారు ఈ దురాచారాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. వారు దేవదాసీలుగా నియమించిన బాలికలను బాల్యదశ నుంచి లైంగికంగా కూడా ఉపయోగించుకుంటూ ఉంటారు. సమాజం కూడా ఈ దేవదాసీలను వ్యభిచారిణులుగానే పరిగణించి వారికి ఎలాంటి సామాజిక గౌరవం ఇవ్వదు. సామాజిక-ఆర్థిక ప్రయోజనాల పరంగా కూడా వారు వివక్షకు గురవుతూనే ఉంటారు.

మహందాను ఆమె బంధువులు దేవదాసీ వ్యవస్థకు అప్పగించారు. తదుపరి ఆమెను వ్యభిచార నిర్వాహకులకు విక్రయించారు. గర్భిణి కావడంతో ఆమెకి వ్యభిచార గృహం నుంచి విముక్తి లభించింది. తిరిగి కుటుంబంతో కలిసిపోయేందుకు ఆమె చేసిన ప్రయత్నాలకు సమాజం నుంచే కాకుండా సొంత కుటుంబం నుంచే ప్రతిఘటన ఎదురు కావడంతో వెలుపలి ప్రపంచంలో జీవనం ప్రారంభంలో ఆమెకు కష్టమే అయింది.

---

13. Josceline Anne Mascarenhas, "How 3 Women Enterpreneures from rural India are creating opportunities for others", your story, 7 March 2015. Available from http://yourstory.com/2015/03/rural-India-women-enterpreneurs/, and Josceline Anne Mascarenhas, "Devadasis To Enterpreneurs:A Journey No One will Forget", Milap, 11 July 2014. Available from http://blog.milaap.org/a-ray-of-hope/.

**కొత్త అవకాశాల కల్పనకు స్ఫూర్తి**

తన కుమార్తె కూడా దేవదాసి కావడాన్ని నివారించాలన్న లక్ష్యంతో ఆమె కర్ణాటకలోని బెల్గాం ప్రాంతంలోని దేవదాసీలందరినీ సభ్యులుగా చేస్తూ మహిళా అభివృద్ధి మాత్తు సంరక్షణ సంస్థ (మాస్) పేరిట ఒక సంస్థను ఆమె ఏర్పాటు చేశారు. మిలాప్ అనే సూక్ష్మరుణ సంస్థ నుంచి మాస్‌కు క్రౌడ్‌ఫండ్ అందింది.

**కొత్త ప్రారంభం**

ఆ సూక్ష్మరుణంతో ఆమె సొంతంగా కుట్టుపని వ్యాపారం ప్రారంభించారు. మరో ముగ్గురు మాజీ దేవదాసీలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో వ్యాపార రుణానికి దరఖాస్తు చేసి ఆ సొమ్ముతో మరో మూడు కుట్టుమిషన్లు సమకూర్చుకున్నారు. స్వల్ప నెలవారీ రుసుముతో మాజీ దేవదాసీలకు కుట్టుపనిలో శిక్షణ ఇచ్చే కార్యక్రమం కూడా ఆమె చేపట్టారు. నాలుగు సంవత్సరాల పాటు వ్యాపార నిర్వహణ అనంతరం ఆమె ఇప్పుడు విజయవంతమైన మైక్రో ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారారు. స్వయంగా కొందరికి ఉపాధి కల్పించడంతో పాటు కుట్టుపనిలో ఆసక్తి గల మహిళలకు శిక్షణ కూడా ఇస్తున్నారు.

అభివృద్ధి చెందిన లేదా వర్ధమాన ఆర్థిక వ్యవస్థల్లో ఏ వ్యాపారంలో ఉన్నప్పటికీ సాధారణంగా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు సామాజిక కట్టుబాటు కలిగి ఉంటారు. యూరప్‌లో 53 శాతం మంది మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు సానుకూల సామాజిక ప్రభావం గల, సమాజ సమస్యలకు, కమ్యూనిటీ సంబంధిత సవాళ్ళకు పరిష్కారం చూపగల ప్రాజెక్టులు చేపట్టినట్టు ఇటీవల నిర్వహించిన ఒక పరిశోధనలో తేలింది. చాలా కమ్యూనిటీల్లో మహిళలు హక్కులు, అవకాశాలు, వనరుల నిరాకరణకు గురవుతున్నారు. ఇలాంటి నిరాదరణే మహిళలు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉన్న, సమాజ సమస్యలకు పరిష్కారం చూపగల, అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోగల అవకాశం ఉండే సామాజిక ప్రాజెక్టులు చేపట్టేందుకు మొగ్గు చూపుతున్నారు.[14]

ఆ రకంగా మహిళలు ఒక లక్ష్యానికి దీటైన మార్కెటింగ్ కార్యకలాపాలు చేపట్టడానికి, తమ ఉత్పత్తులు, సేవల ద్వారా సామాజిక-రాజకీయ సమస్యలకు అనుసంధానం కల్పించే ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. “ఒక లక్ష్యానికి దీటైన బ్రాండ్, మార్కెటింగ్ కార్యకలాపాలు చేపట్టడం ద్వారా వారు సమాంతరంగా కస్టమర్ చైతన్యం కల్పించేందుకు, అమ్మకాలు పెంచుకునేందుకు, ప్రతిష్ఠను పెంచుకునేందుకు, తాము నివశిస్తున్న సమాజానికి తమ వాటా అందించేందుకు, మార్కెటింగ్ వ్యయాలు తగ్గించేందుకు దోహదపడుతున్నారు” అని ఫోర్బ్స్ అధ్యయనంలో తేలింది. “కేవలం ఆర్థిక వెంచర్లు కాకుండా సామాజిక వెంచర్లు చేపట్టడంలో మహిళలు పురుషుల కన్నా 1.17 రెట్లు అధికంగాను, కేవలం ఆర్థిక వెంచర్లు కాకుండా పర్యావరణ ప్రాధాన్యం గల వెంచర్లు చేపట్టడంలో మహిళలు పురుషుల కన్నా 1.23 రెట్లు అధికంగాను ఉన్నారు” అని ప్రపంచ మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల పరిశోధనలో తేలింది.

14. ESADE, "53% of female enterpreneurs undertake projects that can have a social impact", 2 March 2015. Available from http://www.esade.edu/web/eng/about-esade/today/news/viewelement/309946/1/53-of-female-enterprenuers-undertake-projects-that-can-have-a-social-impact, and Tamara Pupic, "Women enterpreneurs choose social impact over profit, study reveals",Arabian Business, 29 February 2016. Available from http://www.arabianbusiness.com/women-enterpreneurs-choose-social-impact-over-profit-study-reveals-623197.html.

**ఉదాహరణ** : కెన్యాలోని ఒక మారుమూల ప్రాంతానికి చెందిన మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ జమీలా అబ్బాస్ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు దేశంలోని ప్రధాన మార్కెట్లలో ఆ సీజన్‌లోని వ్యవసాయ పంటల ధరల సమాచారం అందుకునేందుకు వీలుగా ఎం-ఫారం పేరిట ఒక పరికరాన్ని తయారుచేశారు. ఇది ఒక సామాజిక సమస్యకు పరిష్కారం చూపించడమే కాకుండా ఆమెకు విజయవంతమైన, సుస్థిరమైన వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించింది.

అశోకా ఫౌండేషన్ ఎం-ఫారంపై రూపొందించిన నివేదిక ప్రకారం "ఎం-ఫారం ఒకే ప్రాంతంలోని చిన్నతరహా రైతులందరూ ఒక వేదిక పైకి వచ్చి విస్తారమైన ప్రాంతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు అవసరం అయిన పంటలు పండించే వీలు కల్పించింది. ఎం-ఫారం రైతులను సరఫరాదారులతో అనుసంధానం చేసి విత్తనాలు, ఎరువుల వంటి వ్యవసాయ ఉపకరణాలు డిస్కౌంట్ ధరలకే కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించింది. రైతులు, టోకు కొనుగోలుదారులు, వ్యవసాయ ఉపకరణాల సరఫరాదారులందరినీ ఎం-ఫారం అనుసంధానం చేసింది. కెన్యాలో వ్యవసాయ రంగం ముఖచిత్రాన్నే మార్చి వేసింది. వాస్తవిక డేటాను కళ్ళకు కట్టినట్టు చూపించడంతో పాటు మార్కెట్ వర్గాలన్నీ ఒకరితో ఒకరు అనుసంధానం అయ్యేందుకు ఎం-ఫారం ఒక వేదికగా నిలిచింది". [16]

ఐసిటి ఆధారంగా జమీలా చేసిన ఈ ప్రయత్నం మధ్యవర్తుల వ్యవస్థను నిర్మూలించి రైతులకు మెరుగైన లాభాలు అందించడంతో పాటు వ్యూహాత్మకమైన ఎంటర్‌ప్రెన్యూర్ విభాగంలో అవకాశాలు అందిపుచ్చుకోగల సాధికారికత తెచ్చింది. 2012 సంవత్సరంలో ఎం-ఫారం ఉపయోగించిన రైతులందరూ లాభాల్లో సగటున నూరు శాతం వృద్ధిని సాధించారు. జమీలా రూపొందించిన ఎం-ఫారం సమాజానికి సామాజిక ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వెంచర్‌గా మారింది.

### 2.4.3. నాయకత్వ లక్షణాలకు ప్రోత్సాహం

మహిళలు సామాజిక అవసరాలకు దీటుగా ఎదిగి విధాన నిర్ణయాల్లో నాయకత్వ పాత్ర పోషించే అవకాశం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వల్ల కలుగుతుంది. కొన్ని సందర్భాల్లో పురుషులతో పోల్చితే మహిళలు సొంతవ్యాపారాలు ప్రారంభించేందుకు దారి తీసే కారణాలు భిన్నంగా ఉంటాయి.[17] ఆర్థిక సహకార, అభివృద్ధి

15. Geri Stengel, "Women Enterpreneurs Fuel Social Change and Economic Growth", Forbes, 3 February 2016. Avialable from http://www.forbes.com/sites/geristengel/2016/02/03/women-enterpreneurs-fuel-social-change-and-economic-growth/#1d6d27370e8c.
16. Ashoka, Social Innovation Mapping: Social Enterpreneurs Changing Lives Through ICT (2014). Available from http://www.ashoka.org/files/ICT-Based-Social-Impact_09-2014-report.pdf.

సంస్థ (ఒఇసిడి) మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై రూపొందించిన నివేదిక ఇలా చెబుతోంది. "పురుషులతో పోల్చితే మహిళలు సొంత వెంచర్లు ప్రారంభించడం వెనుక లక్ష్యాలు డబ్బు సంపాదనతో ముడిపడి ఉండవు. తాము చేపట్టే పనిలో సంతృప్తి, సమాజంలో ఏదైనా భిన్నంగా చేయాలన్న తపన, పనికి, కుటుంబ జీవనానికి మధ్య చక్కని సమతూకం సాధించడం లక్ష్యంగా ఉంటాయి. ప్రధానంగా ఈ జాబితాలోని చివరి లక్షణం మహిళలకు ఎంతో ఉపయోగకారిగా నిలుస్తుంది. స్వయం ఉపాధి వల్ల పనిలోను, కుటుంబజీవనంలోను సమానంగా పాలు పంచుకోగల వెసులుబాటు లభిస్తుంది."[17]

కాని ఆసియా, పసిఫిక్ ప్రాంతంలో పరిస్థితి భిన్నంగా ఉంది. చాలా మంది మహిళలు జీవనోపాధి కోసం, కుటుంబాలకు అండగా నిలవడం కోసం ఎంటర్‌ప్రెన్యూర్లుగా మారుతున్నారు.[18] దీనికి తోడు సాంప్రదాయికమైన కార్యకలాపాల నిర్వహణలో ఉన్న అవరోధాలు, కుటుంబంలో ప్రధాన సంరక్షక పాత్రపై సామాజిక అంచనాలు, మరింత మంచి జరిగేందుకు తమ వంతు సాయం చేయాల్సిన సహజసిద్ధమైన అత్యవసర స్థితి మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వెనుక **"అవసరాలు"**గా పని చేస్తున్నాయి. వర్ధమాన ఆర్థిక వ్యవస్థల్లో మహిళలు ఎంటర్‌ప్రెన్యూర్లుగా మారడానికి ఇలాంటి సవాళ్ళతో కూడిన వాతావరణమే దోహదపడుతోంది. ఆ ప్రాంతాల్లో జీవనోపాధితో పాటుగా మరింత ఎదగాలన్న ఆకాంక్ష, తమ కుటుంబాలకు, సమాజానికి ఆర్థిక భద్రత కల్పించాలన్న కోరికతో వ్యాపార రంగంలోని మహిళలు క్రొంగొత్త ఆలోచనలతో ముందుకు రావడానికి స్ఫూర్తిగా నిలుస్తున్నట్టు ఒఇసిడి నివేదిక చెబుతోంది.[19]

మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఒంటరిగాను, ఉమ్మడిగాను కూడా వ్యాపారాలు చేపడుతున్నారు. పురుషులతో పోల్చితే మహిళలే ఒంటరి యాజమాన్య వ్యాపారాల నిర్వహణకు (పురుషుల్లో 62 శాతం, మహిళల్లో 68 శాతం) మొగ్గు చూపుతున్నట్టు గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మానిటర్ పేర్కొంది.

ఆఫ్రికాలోను, త్వరితంగా అభివృద్ధి చెందుతున్న ఆసియా ప్రాంతంలోను ఈ తరహా ధోరణి అధికంగా ఉంది. ఇందుకు భిన్నంగా మధ్య ప్రాచ్యం, ఆసియాలో సాపేక్షంగా అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో వ్యాపారవెంచర్లలో ముగ్గురు అంతకన్నా ఎక్కువ మంది భాగస్వాములతో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు బృందాలుగా పని చేస్తున్నారు.[20] అలాగే వర్ధమాన ఆర్థిక వ్యవస్థల్లో కొన్ని సామాజిక (కొన్ని చోట్ల చట్టపరమైన) కట్టుబాట్ల కారణంగా భాగస్వామ్య వ్యాపారాలు ప్రాచుర్యంలో ఉన్నాయి.

---

17. Mario Piacentini, "Women Enterpreneurs in the OECD: Key Evidence and Policy Changes", OECD Social, Employment and Migration Working Paper No.147, 23 July 2013. Available from http://www.oecd-library.org/social-Issues-migration-health/women-enterpreneurs-in-the oecd_5k43bvtkmb8v-en;jsessionid=6ibahbo85ugeu.x-oecd-live-03.
18. OECD, Enhancing Women's Economic Empowerment through Entrepreneurship and Business Leadership in OECD Countries (2014). Available from http://www.oecd.org/gender/Enhancing%20Women%20Economic%20Empowerment_Fin_1_Oct-2014.pdf
19. ESCAP, Fostering Women's enterprenuership in ASEAN: Transforming prospects, transforming societies (Bangkok, 2016)
20. Ibid

స్థూల సామాజికాభివృద్ధి, సాధికారికత సాధనకు మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అధికంగా దోహదపడుతుంది గనుక మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల కోసం చేయాల్సింది ఇంకా ఎంతో ఉంది. ఇలా చేయడం వల్ల మరింత వృద్ధి అవకాశాలున్న రంగాలు, ఎగుమతులు, అంతర్జాతీయ మార్కెట్లలో ఫైనాన్సింగ్, సామర్థ్యాల అభివృద్ధి, నెట్‌వర్క్‌లు, ఎంటర్‌ప్రెన్యూర్ విద్య, ఐసిటి విభాగాల్లో మరిన్ని అవకాశాలు వారికి అందుబాటులోకి వస్తాయి. వచ్చే విభాగంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు ఎదురవుతున్న ప్రధాన సమస్యలు, పరిష్కారాలను చర్చిద్దాం.

**తెలుసుకోవాల్సిన, చేయాల్సిన అంశాలు...**

మీ మార్గదర్శకుల ద్వారా సేజా వ్యక్తిగతంగా ఈ దిగువ అంశాలు పరిశీలించండి:

- మహిళలపై తాజాగా విడుదలైన గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మానిటర్ నివేదిక ప్రకారం మీ దేశం పరిస్థితి ఏమిటి? ఈ నివేదికను మీరు http://grmconsortium.org/. నుంచి అందుకోవచ్చు.
- దేశంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు కీలక అవరోధాలు, సహాయక అంశాలు ఏమిటి?

**మిమ్మల్ని మీరే పరీక్షించుకోండి**

- సాధికారికత అంటే ఏమిటి?
- ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అంటే ఏమిటి?
- ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఏ విధంగా మహిళల్లో సాధికారత తెస్తుంది?

**కీలక సందేశాలు**

▶ సామర్థ్యాలు, లాభదాయకమైన వ్యాపారాల ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన ఉమ్మడి భావనే ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్. ఆర్థిక ప్రయోజనాలు...కొన్ని సందర్భాల్లో సామాజిక లాభాల లక్ష్యంతో రిస్క్ ఎదుర్కొనడం, సవాళ్ళతో కూడిన అవకాశాలను అవగాహన చేసుకోవడం, వనరులన్నింటినీ ఒక చోట చేర్చడం ద్వారా ఏదైనా ఒక నవకల్పనకు కృషి చేయడం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో భాగంగా ఉంటాయి.

▶ వర్థమాన ప్రపంచంలోని వర్థమాన ఎంటర్‌ప్రెన్యూర్లలో మహిళలే ఎక్కువగా ఉన్నారు. అంతర్జాతీయంగా మూడింట ఒక వంతు చిన్న, మధ్యతరహా సంస్థలను మహిళలే నడుపుతున్నారు.

▶ మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వల్ల ఏ దేశ జనాభాలో అయినా జనాభాపరంగా ఉన్న సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవడంతో పాటు మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు, వారి కుటుంబాలను ఆర్థిక సమస్యల నుంచి బయటపడేయడం సాధ్యమవుతుంది.

▶ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్ళను సానుకూల దృక్పథంతో ఎదుర్కొనేందుకు, ఉమ్మడిగా అభివృద్ధి చెందేందుకు, వివక్షాధోరణులకు వ్యతిరేకంగా తమ వాణిని వినిపించేందుకు మహిళలకు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సహాయకారిగా ఉంటుంది.

# III. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు అవరోధాలు, సహాయకాలు

సమాజంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ప్రత్యేకించి ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఎదుర్కొంటున్న అవరోధాలు, సహాయకంగా నిలుస్తున్న అంశాలను ఈ విభాగం చర్చిస్తుంది. సామాజిక-సాంస్కృతిక స్థితిగతులు, విధానపరమైన, నియంత్రణాపరమైన పరిస్థితులు, ఆర్థిక సహాయ లభ్యత, సామర్థ్యాల అభివృద్ధి విభాగాల్లో మహిళలకు ఎదురవుతున్న సవాళ్ళన్నీ ఇందులో చర్చకు వస్తాయి.
అధ్యయన ఫలితం

2. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు అవరోధంగా ఉన్న అంశాలతో పాటు సహాయకారిగా నిలుస్తున్న అంశాలపై అవగాహన

### 3.1 సామాజిక-సాంస్కృతిక అంశాలు

#### 3.1.1. అవరోధాలు

ప్రతికూల సామాజిక-సాంస్కృతిక పరిస్థితులు

సాంప్రదాయికంగా మహిళలను గృహిణులుగానే పరిగణిస్తారు. వారి పాత్రను ఇంటికే పరిమితం చేస్తారు. ఇంటి నిర్వహణ, పిల్లల సంరక్షణే వారి బాధ్యతగా పరిగణిస్తారు. సమాజంలోని ఇలాంటి ఆలోచనలే మహిళలు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో భాగస్వాములు కావడానికి అవరోధంగా నిలుస్తున్నాయి.

మహిళలు సూక్ష్మస్థాయిలో వ్యాపారాలు ప్రారంభించేందుకు ప్రభుత్వాలు రూపొందించిన విధానాలు, అందుబాటులోకి తెచ్చిన సదుపాయాలపై మహిళలకు సరైన సమాచారం అందించడంలేదు. అంతే కాదు...

- నెట్‌వర్క్‌లు (ఉదాహరణ: వృత్తిపరమైన, సాంకేతికమైన, సామాజికమైన)
- సమాచారం (ఉదాహరణ: ఆర్థిక వ్యూహం, తాజా మార్కెట్ సమాచారం)
- ఫైనాన్స్ (ఉదాహరణ: రుణాలు లేదా పెట్టుబడులు,
- శిక్షణ
- చలన శక్తి

వంటి అంశాల్లో కూడా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు కొన్ని చోట్ల సామాజికంగాను, చట్టపరంగాను అవరోధాలు ఎదుర్కొంటున్నారు.

**ఉదాహరణ:** ఆఫ్ఘనిస్తాన్‌లో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లను ప్రోత్సహించేందుకు విధానపరంగా, సామర్థ్యాల అభివృద్ధి పరంగా ప్రభుత్వ మద్దతు ఉన్నప్పటికీ పురుషాధిక్య సమాజం కావడం వల్ల మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఎంతో శ్రమపడాల్సివస్తోంది. భద్రతాలోపం వల్ల పెట్టుబడులు క్షీణించి లేదా తగ్గడం, అతి తక్కువ లాభదాయకత ఇందుకు కారణాలు.21

### 3.1.2. సహాయక అంశాలు

దేశానికి, ప్రాంతానికి సంబంధించిన సవాళ్ళు

మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు ప్రతీ ఒక్క ప్రాంతంలోనూ ఆ ప్రాంతానికే చెందిన కొన్ని లాభాలు, కొన్ని సవాళ్ళు కూడా ఉన్నాయి. ఆయా దేశాల్లోని సామాజిక-ఆర్థిక నిర్మాణం, దేశం ఎదుర్కొంటున్న సమస్యల ఆధారంగా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు, దానికి సంబంధించిన అంశాలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన సహాయంలో తేడా ఉంటుంది.

**ఉదాహరణ** : బంగ్లాదేశ్‌లో ప్రభుత్వం, పలు ప్రభుత్వేతర సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు సమాచార ఎంటర్‌ప్రెన్యూర్లుగా లేదా ఇన్ఫోలేడీస్‌గా పని చేసేందుకు మద్దతు ఇస్తున్నాయి. సమాజంలో నిరాదరణకు గురవుతున్న వర్గాల వారికి ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, మహిళా హక్కులు వంటి అంశాల్లో ఐసిటి ఆధారంగా సమాచారం అందుబాటులో ఉంచడం వీరి ప్రధాన విధి. ఈ రోజు సమాజంలో చాలా కమ్యూనిటీలు ఇన్ఫోలేడీస్ సేవలను విస్తృతంగా ఆమోదిస్తున్నాయి. ఫలితంగా ఇన్ఫోలేడీస్ ఆదాయాలు కూడా పెరుగుతున్నాయి. సరైన సమాచార వ్యవస్థ లేకపోవడం, ఐసిటి మౌలిక వసతుల లోటు కారణంగా సమాజం ఈ ఇన్ఫోలేడీస్‌ను ఆమోదించడం ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కారణమయింది. 22

**తెలుసుకోవాల్సిన, చేయాల్సిన అంశాలు...**
మీ మార్గదర్శకుల ద్వారా లేదా వ్యక్తిగతంగా ఈ దిగువ అంశాలు పరిశీలించుకోవాలి:

- మీ సమాజంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు ఎదురవుతున్న సామాజిక, సాంస్కృతిక అవరోధాలేమిటి? మనం ఇప్పుడు చర్చించిన అవరోధాల కన్నా అవి భిన్నమైనవా?
- సహాయకారిగా ఉన్న అంశాలేమిటి? వాటిలో భిన్నత్వం ఏమిటి?

21. Donna Kelly and others, Special Report: Women's Enterprenuership (Global Enterprenuership Monitor, 2015). Available from http://grmconsortium.org/report/49281
22. Petra Dunne, "Hope for Afghanistan's Women Enterpreneurs?" The Asia Foundation, 7 August 2013. Available from http://asiafoundation.org/in-asia/2013/08/07/hope-for-afghanistans-women-enterpreneurs/.

## 3.2 విధాన నియంత్రణ వాతావరణం

### 3.2.1 అవరోధాలు

సరైన విధానాలు, నియంత్రణ వాతావరణ లోపం

ప్రభుత్వ యంత్రాంగంలో సమన్వయ లోపం కారణంగా మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన విధానాలు, చొరవలు సమాజంలోకి చొచ్చుకుపోలేకపోతున్నాయి.పైగా స్వభావరీత్యా కూడా అవి వేరుగా ఉంటున్నాయి. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించేందుకు ప్రత్యేకించి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం ప్రభుత్వాలు కొన్ని విధానాలు రూపొందించినా అవి ఎవరిని ఉద్దేశించి చేశారన్నది ప్రచారం చేయకపోవడం వల్ల ఎవరిని ఉద్దేశించి చేశారో ఆ వర్గాల నుంచి సరైన స్పందన రావడంలేదు. మహిళల కోసం తీసుకున్న చొరవలపై అవగాహనాలోపం, అధికార యంత్రాంగంలోని సంక్లిష్టతల కారణంగా వాటి అమలు సజావుగా సాగడంలేదు. వర్ధమాన సమాజాల్లో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు వ్యాపారాల నమోదు, యాజమాన్యం, పన్నుల పరంగా కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. విధానాల్లో స్థిరత్వం లేకపోవడం, సరైన ప్రభుత్వ మద్దతు లేకపోవడం ఇందుకు కారణాలు. చాలా సందర్భాల్లో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించి, మద్దతు ఇచ్చే బాధ్యత ఎవరిదన్నది స్పష్టంగా లేకపోవడం వల్ల మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ కార్యకలాపాల్లో జాప్యాలు చోటు చేసుకుని స్తబ్దత నెలకొంటోంది.

ఆసియా పసిఫిక్ ప్రాంతంలో జాతీయ స్థాయిలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు నిర్వహించాల్సిన పాత్రపై విధాన నిర్ణేతలు సానుకూలంగానే ఉన్నప్పటికీ ఆయా వర్గాలను ఉద్దేశించిన విధానాలు, కార్యక్రమాలు చాలావరకు పరిమితంగానే ఉన్నాయి.

**ఉదాహరణ:**

- చైనా, మలేసియా దేశాల్లో చిన్న,మధ్యతరహా పరిశ్రమల వృద్ధే ఆర్థికాభివృద్ధికి కీలకమన్న గుర్తింపుతో పాటు ఆయా ప్రభుత్వాలు రూపొందించే విధానాలు స్థూల ప్రాంతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగానే ఉన్నాయని మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు భావిస్తున్నారు. సమాజంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల పాత్రను సరిగ్గానే గుర్తించినప్పటికీ వారిని ప్రోత్సహించేందుకు రూపొందిస్తున్న విధానాలు, కార్యక్రమాలు అరకొరగా, తాత్కాలికమైనవిగానే ఉన్నాయి. కొన్ని మైక్రోక్రెడిట్, శిక్షణ కార్యక్రమాలు మినహాయిస్తే మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల ప్రత్యేక ప్రయోజనాలను ఉద్దేశించి కార్యక్రమాల రూపకల్పన చెప్పుకోదగినంతగా లేదు. 23

---

23. Infolady. Available from http://infolady.com.bd/.

◆ టాంజానియాలో భూముల చట్టం, గ్రామీణ భూముల చట్టం 1999 కింద భూముల కొనుగోలు, యాజమాన్యం, వినియోగం, లావాదేవీల విషయంలో మహిళలకు పురుషులతో సమాన హక్కులున్నాయి. అయితే అధికారిక చట్టాలకు అతీతమైన ఆ సమాజంలోని సాంప్రదాయిక కట్టుబాట్లదే పైచేయి కావడం వల్ల వారసత్వ హక్కు విషయంలో మహిళలు వివక్షకు గురవుతున్నారు. ఉదాహరణకి భర్తను పోగొట్టుకున్న మహిళకు చట్టపరంగా భర్త ఆస్తిపై వారసత్వ హక్కు ఉన్నప్పటికీ సామాజిక నియమాల ప్రకారం అలాంటి మహిళలకు భర్త ఆస్తిపై ఎలాంటి హక్కు ఉండదన్న కట్టుబాటే చలామణి అవుతోంది.24

### 3.2.2. సహాయక అంశాలు 24,25

విధానాల్లో ప్రాధాన్యత, రూపకల్పన లక్ష్యాలు

మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లను ప్రోత్సహించేందుకు సమర్థవంతమైన విధానాలు రూపొందించే సమయంలో విధాన రూపకర్తలు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు సంబంధించిన జాతీయ వ్యూహాలు, సమాజంలో మహిళల హోదా, ఐసిటి మౌలిక వసతుల అభివృద్ధి, మార్కెట్ సరళీకరణ విధానం విశ్లేషించుకోవాలి. మహిళాఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను దేశం అనుసరించే జాతీయాభివృద్ధి విధానం, ప్రణాళికా ప్రక్రియలో భాగం చేయాలి.

**ఉదాహరణ** : మలేసియాలో రూపొందించిన విజన్ 2020లో దేశ సుస్థిర, సమ్మిళిత ఆర్థికాభివృద్ధిలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ఒక అంతర్గత భాగంగా చేశారు. ఈ దీర్ఘకాలిక లక్ష్యాన్ని సాధించేందుకు 2011-15 సంవత్సరాల కాలానికి 10వ మలేసియా ప్రణాళికను అమలుపరుస్తున్నారు. మహిళల ఆర్థిక సాధికారికత కోసం చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కీలకమని ఆ ప్రణాళికలో గుర్తించారు. 26

**అధికారిక వ్యూహాల మధ్య సమన్వయం**

మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అభివృద్ధి వ్యూహాలు సమర్థవంతంగా అమలు జరగడం అనేది ఇందుకోసం అమలు పరుస్తున్న విధానాలు, కార్యాచరణ మధ్య సమన్వయంపై ఆధారపడి ఉంటుంది. ప్రత్యేకించి వ్యూహాత్మక అభివృద్ధి ప్రాధాన్యతలు, అందుకు అనుకూలమైన రంగాల గుర్తింపు చాలా అవసరం. ఈ ప్రతిపాదిత కార్యక్రమాలు, విధానాలు అమలుపరచడానికి వ్యవస్థాత్మక, సహకార యంత్రాంగాన్ని రూపొందించడం అత్యంత కీలకం.

---

24. ESCAP, Enabling Enterpreneurship for Women's Economic Empowerment in Asia and Pacific, undated. Available from http:// www.unescap.org/resources/enabling-enterpreneurship-women's -economic-empowerment-asia-and-pacific.
25. Breif on Gender Issues in Tanzania: Stocktaking and Emerging Priorities, June 2011.
26. United Nations Conference on Trade and Development, Enterpreneurship Policy Framework and Implementation Guidance (New York and Geneva, 2012), p.9. Available from http:// www.unctad.org/en/PublicationsLibrary/ diaeed2012d1_en.pdf.

**ఉదాహరణ:** మారిషస్‌లో అమలు జరుగుతున్న ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కార్యక్రమాల నిర్వహణలో లింగసమానత్వం, బాలల అభివృద్ధి, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సన్నిహితంగా పని చేస్తోంది. మహిళా ఆర్థిక సాధికారత అధికారిక లక్ష్యంగా పెట్టుకున్న ఈ శాఖ ఆ లక్ష్యసాధన కోసం జాతీయ మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసింది. ఈ చర్య వల్ల స్థానిక మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల సాంకేతిక, నిర్వహణా సామర్థ్యాలు గణనీయంగా మెరుగుపడ్డాయి. 27

### నిరంతర పర్యవేక్షణ, మదింపు

నిర్దేశిత లక్ష్యాలు అనుకున్నట్టుగానే అమలుజరుగుతున్నాయా అన్నది తెలుసుకోవాలంటే ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కోసం చేపట్టిన వివిధ కార్యక్రమాల తీరును నిరంతరం పర్యవేక్షించడం, మదింపు చేయడం అత్యంత కీలకం. ఆయా కార్యక్రమాల నాణ్యతకు పాలసీ రూపకర్తలు, అమలు కోసం కృషి చేస్తున్న వారందరినీ బాధ్యులను చేయాలి. ప్రత్యేకించి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కార్యక్రమాల పనితీరును పర్యవేక్షించి, అమలుపరిచే క్రమంలో స్టార్టప్ వెంచర్లు ఎన్ని ఉన్నాయి, అవి ఏ మేరకు మనుగడ సాగించగలుగుతున్నాయి వంటి ఉమ్మడి సూచికలు అమలుపరచడం చాలా అవసరం. అలాగే మొత్తం ఎంత ఉపాధికల్పన జరిగింది, ఎంతమేరకు విలువ జోడింపు జరిగింది వంటి ఆర్థిక సూచికలు, పేదరిక నిర్మూలన, మహిళా సాధికారికత వంటి సామాజిక సూచికలు కూడా ఇందులో చేర్చాలి. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల అవసరాలు, హోదా తెలుసుకోవాలంటే లింగభేదాన్ని బట్టి గణాంకాలను విభజించడం చాలా అవసరం.

**ఉదాహరణ:** ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రాజెక్టులను నిరంతరం పర్యవేక్షించి, మదింపు చేయడానికి మలేసియా ప్రభుత్వం ఒక కొత్త ఆర్థిక నమూనాను వినియోగిస్తోంది. ఈ నమూనా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ చొరవలు ఎలాంటి అవరోధాలు లేకుండా ముందుకు సాగడానికి, వ్యాపార నిర్వహణలో పారదర్శకతకు మద్దతు ఇవ్వడానికి, వెలుపలి మద్దతుపై ఎంటర్‌ప్రెన్యూర్ల ఆధారనీయత తగ్గించడానికి క్రియాశీలంగా కృషి చేస్తుంది.

### తెలుసుకోవాల్సిన, చేయాల్సిన అంశాలు...

మార్గదర్శకత్వం వహిస్తున్నవారి వైపు నుంచి, వ్యక్తిగతంగా మీరు పరిశీలించాల్సిన అంశాలు:

- మీ దేశంలో, ప్రాంతంలో, సమాజంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు సహాయకారిగా నిలిచే ప్రత్యేక విధానాలు అందుబాటులో ఉన్నాయా?
- మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల కన్నా పురుష ఎంటర్‌ప్రెన్యూర్లకు ప్రాధాన్యం ఇచ్చే లేదా పురుష ఎంటర్‌ప్రెన్యూర్ల కన్నా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు ప్రాధాన్యం ఇచ్చే విధానాలేమైనా ఉన్నాయా?
- అధికారిక కేటాయింపులు, వాస్తవంలో ఆచరణీయంలో ఉన్న అంశాల మధ్య వ్యత్యాసం ఏమైనా ఉన్నదా?

---

27. Ibid., p. 10.

28. United Nations Conference on Trade and Development, Entrepreneurship Policy Framework and Implementation Guidance (New York and Geneva, 2012), p.12. Available from http:// www.unctad.org/en/PublicationsLibrary/ diaeed2012d1_en.pdf.

### 3.3 ఫైనాన్స్ అండ్ క్రెడిట్

సామాజిక - ఆర్థిక హోదాతో సంబంధం లేకుండా ప్రపంచవ్యాప్తంగా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ గురించి మాట్లాడే సమయంలో ప్రధానంగా చర్చకు వచ్చే అత్యంత ప్రధానమైన అంశం ఫైనాన్స్.

#### 3.3.1 అవరోధాలు

ఫైనాన్స్, రుణాలు తగినంతగా అందుబాటులో లేకపోవడం

సంపన్నదేశాల్లో అయినా, వర్థమాన దేశాల్లో అయినా ప్రపంచవ్యాప్తంగా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య తగినంతగా ఫైనాన్స్, రుణసదుపాయం అందుబాటులో లేకపోవడం. దేశాల మధ్య దీనికి సంబంధించి వ్యత్యాసాలుండవచ్చు. ఈ విభాగంలో ఎదురవుతున్న వివిధ సవాళ్ళను దిగువన వివరించడం జరిగింది.

**ఎ) చట్టపరమైన అవరోధాలు**

పురుషులతో సమానంగా రుణాలు, ఫైనాన్సింగ్ అందుకోవడానికి మహిళలకు చట్టపరమైన అవరోధాలున్నట్టు పరిశోధనలో తేలింది. వ్యాపారాల పట్ల ఆసక్తి గల మహిళలు రుణం లేదా ఫైనాన్స్ పొందడానికి కుటుంబంలోని పురుషుల సంతకం తప్పనిసరి కావడం ఒక ప్రధాన అవరోధం. వ్యాపారాల మనుగడ బాగుండాలంటే పురుషులను భాగస్వాములను చేసుకుని మహిళలు వ్యాపారాలు ప్రారంభించాలని సమాజం సహజసిద్ధంగా కోరుకుంటుంది. అలాగే వ్యాపారాలు, ఇతర కార్యకలాపాలు చేపట్టాలనుకునే మహిళలకు రుణాలు అందించేందుకు అధిక ప్రత్యామ్నాయ విలువను కోరుతున్న ఆర్థిక సంస్థలు కూడా ఉన్నాయి.

**ఉదాహరణ** : మహిళలకు ఆస్తి యాజమాన్యం, రుణలభ్యత, సంబంధిత అంశాలపై అన్ని పరిమితులను ఇండోనేసియా ప్రభుత్వం రద్దు చేసింది. జాతీయస్థాయిలో చేసిన ఈ సంస్కరణ అన్ని ప్రాంతాల్లోను స్థిరంగా అమలు జరగడంలేదు. కొందరు మహిళలు ఇప్పటికీ రుణదరఖాస్తు చేయడానికి కుటుంబంలోని పురుషునితో కూడా సహదరఖాస్తుదారుడిగా సంతకం చేయించాల్సిన పరిస్థితి ఉంది.

భారతదేశంలో కుటుంబ ఆస్తుల్లో పురుషులు, మహిళలకు రాజ్యాంగపరంగా సమాన హక్కు కల్పించారు. కాని ఇప్పటికీ కుటుంబ వ్యాపారాలు, కుటుంబ ఆస్తులకు మహిళలను వారసులుగా ఎంచుకునే ధోరణి అరుదుగానే కనిపిస్తుందని మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లపై ఎస్కాప్ నిర్వహించిన అధ్యయనంలో తేలింది.29

29. ESCAP, Enabling Enterpreneurship for Women's Economic Empowerment in Asia and Pacific, undated. Available from http:// www.unescap.org/resources/enabling-enterpreneurship-women's -economic-empowerment-asia-and-pacific.

**అరకొర ఆర్థిక కార్యకలాపాలు, నామమాత్రపు పెట్టుబడి అవకాశాలు**

ఎంటర్‌ప్రెన్యూర్ కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాల్లో మహిళల పాత్ర ఇప్పటికీ నామమాత్రంగానే ఉంది. ఎంటర్‌ప్రెన్యూర్ కార్యకలాపాలు లేదా ఆర్థిక వ్యవహారాలతో మహిళలకు సంబంధం లేదు లేదా వారి పాత్ర నామమాత్రం అన్నది సాంప్రదాయంగా అనుసరిస్తున్న విశ్వాసం.

పలు విధానాలు, స్టార్టప్ నిధుల కేటాయింపులు లింగసమానత్వం పాటించేవిగా లేవు. దీని వల్ల స్థితిమంతులైన పురుష ఎంటర్‌ప్రెన్యూర్లతో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు పోరాడవలసివస్తోంది. పెట్టుబడి నిధుల విషయంలో కూడా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు పురుషులతో పోల్చితే చాలా కష్టాలు పడుతున్నారు.

**ఉదాహరణలు:**

- పాకిస్తాన్‌లో మహిళలకు ఆర్థిక సర్వీసులు, రుణాల లభ్యత ఒక సవాలే. గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ అధ్యయనం ప్రకారం పాకిస్తాన్‌లో మూడు శాతం మంది మహిళలకు మాత్రమే లాంఛనప్రాయంగా బ్యాంకు ఖాతాలున్నాయి. మైక్రోఫైనాన్స్ రుణాలు పొందిన వారిలో 26 శాతం మంది మాత్రమే మహిళలు. అంతే కాదు చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు రుణాలు పొందిన వారిలో రెండు శాతం మంది మాత్రమే మహిళలున్నారు. 30

- నైజీరియాలో మహిళలు తమకు అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులను వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టడం కన్నా తరచుగా కుటుంబ అవసరాలకే (ఉదాహరణ: ఆరోగ్యం, విద్య) వినియోగించాల్సివస్తోంది. అలాగే మరి కొందరు తమ **"తెగ"** లో లేదా పురుష భాగస్వామ్యం గల వెంచర్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారు.

30. Global Enterpreneurship and Development Institute, "The Gender Global Enterpreneurship and Development Index (GEDI)", 2014. Available from http://i.dell.com/sites/doccontent/corporates/secure/en/Documents/Gender_GEDI_Executive_Report.pdf.
31. Bolane Deborah Metilewa, Olorunfemi Adebisi Onakoya and Adulona Oluremi Oke, :ICT and Gender Specific Challenges Faced by Female Enterpreneurs in Nigeria", International Journal of Business and Social Science, vol.6no.3 (March 2015).
32. Paula Fernandez, 6 Challenges Women Enterprenuers Face (and How to Overcome them)", Business News Daily , 10 May 2016 Available from http://www.businessnewsdaily.com/5268-women-enterpreneur-challenges.html.
2 March 2016. http://www.businessnewsdaily.com/7275-
33. OECD,Enhancing Women's Economic Empowerment through Enterpreneurship and Business Leadership in OECD Countries (2014). Available from http://www.oecd.org/gender/Enhancing%20Women%20Economic%20Empowerment_Fin_1_Oct-2014.pdf

### 3.3.2. సహాయక అంశాలు[31,32]

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు ప్రోత్సాహం ఇచ్చే ప్రభుత్వ విధానాలు, రెగ్యులేటరీ నిబంధనలు మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ దిగువ లక్ష్యాలతో పని చేయాల్సి ఉంటుంది.[33]

- ▶ వ్యాపారానుకూల చట్టాలు, విధానాల రూపకల్పన
- ▶ నియంత్రణాపరమైన పరిమితులను నివారించేందుకు పాలనాయంత్రాంగంలో అచేతన స్థితి నిర్మూలన
- ▶ మహిళా, పురుష ఎంటర్‌ప్రెన్యూర్లందరికీ సమానంగా ఆర్థిక వనరుల లభ్యత
- ▶ పురుషులకు, మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, శిక్షణ, పర్యవేక్షణ, మెంటరింగ్ ద్వారా సామర్థ్యాల పెంపునకు అవసరమైన నెట్‌వర్క్ ఏర్పాటు లింగ సమానత్వంతో కూడిన ప్రభుత్వ విధానాలు, నియంత్రణ వ్యవస్థ

ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై భిన్నదేశాల భాగస్వామ్యంతో పరిశోధనలు నిర్వహించే ఎస్కాప్ లింగవివక్షకు తావు లేని, సమానత్వం, వ్యాపారానుకూలతతో కూడిన నియంత్రణ వ్యవస్థ అభివృద్ధికి ఈ దిగువ చర్యలు సూచించింది.[34]

- ◆ ప్రభుత్వ నిర్వహణలోని ఆర్థిక కార్యక్రమాల్లో లింగవివక్షకు తావు లేని సమానత్వం కోసం రూపొందించిన బడ్జెటింగ్‌కు అనుబంధంగా లక్ష్యనిర్దేశిత కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.
- ◆ లింగసమానత్వ బడ్జెట్ ప్రణాళికకు అనుగుణంగా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల కోసం ఉద్దేశించిన రుణమద్దతు స్కీమ్‌ల పనితీరును మదింపు చేసి వాటి మనుగడ, నిధుల స్థాయి, లభ్యతను పెంచేందుకు చర్యలు తీసుకోవాలి.
- ◆ వ్యాపారాభివృద్ధిలోని అన్ని దశల్లోను ప్రత్యేకించి వర్కింగ్ కాపిటల్, ఆధునికీకరణ, టెక్నాలజీ నవ్యత, వ్యాపారాల కొనుగోళ్ళు, విస్తరణ వంటి వివిధ దశల్లో రీ ఇన్వెస్ట్‌మెంట్‌కు నిధులు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలి.
- ◆ అందుబాటులో ఉన్న రుణాలపై సమగ్ర సమాచారం అందించి లభ్యతను పెంచే "వన్‌స్టాప్" లోన్‌సెంటర్లను ఏర్పాటు చేయాలి.
- ◆ రుణాలకు దరఖాస్తు చేసిన మహిళల పట్ల వివక్ష లేని నిజాయతీపూర్వకమైన, సమానత్వంతో కూడిన ఆర్థిక సంస్థల అభివృద్ధికి ప్రమాణాలు రూపొందించాలి.
- ◆ పోస్టాఫీసులు, రేడియో, ఆన్‌లైన్ పోర్టళ్ళు, సామాజిక మాధ్యమం ద్వారా మహిళలకు సమాచారం అందించే వ్యవస్థలను ప్రోత్సహించి అన్ని ప్రాంతాలకు సమానావకాశాలు కల్పించగల ఆర్థిక ఉత్పత్తులపై ఒక క్రమపద్ధతిలో సమాచారం అందించగల వ్యవస్థలు అభివృద్ధి చేయాలి.

---

29. ESCAP, Enabling Entrepreneurship for Women's Economic Empowerment in Asia and Pacific, undated. Available from http:// www.unescap.org/resources/enabling-entrepreneurship-women's -economic-empowerment-asia-and-pacific.

- మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించి వారికి ఎక్కువగా రుణాలు అందించేందుకు ముందుకు వచ్చే ఆర్థిక సంస్థలకు పన్ను రాయితీలు కల్పించే విధానం రూపొందించాలి.
- దరఖాస్తుపై కుటుంబంలోని పురుషుల్లో ఎవరైనా ఒకరు సంతకం చేయాలన్న నిబంధనతో పాటుగా మహిళలు ఒంటరిగా కాకుండా ఉమ్మడిగా రుణాలకు దరఖాస్తు చేసుకోవాలన్న నిబంధనను కూడా ఉపసంహరించాలి.
- కొల్లేటరల్ హామీలు అవసరం లేని పరపతిని ప్రోత్సహించే ఉమ్మడి గ్యారంటీ స్కీమ్ రూపొందించడంతో పాటు నగలు, ఇతర విలువైన వస్తువులు కూడా కొల్లేటరల్‌గా అనుమతించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

కేస్ స్టడీ 2లో పొందుపరిచిన బంగ్లాదేశ్‌కు చెందిన ఐసిటి కంపెనీ దోహాటెక్ చైర్మన్ లూనా షంశుద్దోహ అనుభవం వర్ధమాన ఆర్థిక వ్యవస్థలో ఐసిటిలోని మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఎదుర్కొంటున్న సవాళ్ళు, వాటిని అధిగమించగల మార్గాలను తెలియచేస్తుంది.

### చేయాల్సిన అంశాలు...

మార్గదర్శకత్వం వహిస్తున్నవారి వైపు నుంచి, వ్యక్తిగతంగాను మీరు పరిశీలించాల్సిన అంశాలు:

- మీ కమ్యూనిటీలోని మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఎవరైనా ఫండ్/రుణం అందుకోవడానికి చట్టపరమైన అవరోధాలేవైనా ఎదుర్కొంటున్నారా?
- రుణం పొందేందుకు వారికి ప్రత్యేక సదుపాయాలేవైనా ఉన్నాయా లేక మొత్తం ప్రాసెస్ అంతా లింగతటస్థంగా సాగుతోందా?
- మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వెలుపలికి తీసుకురాగల, సమగ్ర సమాచారం అందించగల ప్రత్యేక సమాచారం లేదా ప్రత్యేక చర్యలు ఏవైనా అందుబాటులో ఉన్నాయా?

### కేస్‌స్టడీ 2.

**అవరోధాలను ఛేదిస్తూ మార్గదర్శిగా పయనం**

లూనా షంశుద్దోహ బంగ్లాదేశ్‌లో ప్రముఖ ఐసిటి కంపెనీల్లో ఒకటైన దోహాటెక్ సారథి, ఐసిటి ఎంటర్‌ప్రెన్యూర్లకు మార్గదర్శి. 1992లో కనెక్టివిటీ నామమాత్రంగానే ఉన్న, పరిమిత ప్రభుత్వ మద్దతు గల వాతావరణంలో ఆమె దోహాటెక్ కంపెనీని స్థాపించారు.

**దోహాటెక్ ఏర్పాటు వెనుక స్ఫూర్తి**

గవర్నెన్స్, విద్య, ఆరోగ్యసంరక్షణ, రిటైల్ మేనేజ్‌మెంట్ రంగాల్లో స్థానిక, అంతర్జాతీయ మార్కెట్‌కు అవసరం అయిన ఐసిటి సేవలను దోహాటెక్ అందిస్తుంది. బంగ్లాదేశ్, కెనడా, స్విట్జర్లాండ్, అమెరికా దేశాలకు చెందిన వాణిజ్య క్లయింట్లకు అవసరం అయిన వెబ్ అప్లికేషన్లు, డేటాబేస్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్లు, ఎలక్ట్రానిక్ పబ్లిషింగ్ అప్లికేషన్లు ఈ సంస్థ అభివృద్ధి చేసింది. ఐసిటి ప్రారంభ దశలో ఉన్న సమయంలోనే ప్రపంచ మార్కెట్‌కు ఐసిటి సొల్యూషన్లు అందించడానికి గల అవకాశాలను లూనా గుర్తించారు. అందుకు దీటైన వ్యాపార నమూనా ఆమె రూపొందించి అందులో తన కంపెనీని అగ్రస్థానంలో నిలపగల సేవలకు రూపకల్పన చేశారు.

**సవాళ్ళు**

కంపెనీ ప్రారంభ సమయంలో సుశిక్షితులైన మానవవనరుల కొరతను ఆమె గుర్తించారు. మంచి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లను గుర్తించగలిగినా వారి ఆంగ్ల భాషా ప్రావీణ్యం పెద్ద సమస్య అయింది. అలాగే ఐసిటి సంబంధిత మార్కెటింగ్, ఫైనాన్స్, మేనేజ్‌మెంట్ చేయగల మానవ వనరులు అప్పటికి బంగ్లాదేశ్‌లో అందుబాటులో లేరు.

ఐసిటికి మద్దతు ఇవ్వగల విధానాలు గాని, రెగ్యులేటరీ యంత్రాంగం గాని లేకపోవడం వల్ల కంపెనీ వృద్ధి చెందలేకపోయింది. లూనా కంపెనీ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేసిన సమయంలో బంగ్లాదేశ్‌లో సరైన మేథోసంపత్తి హక్కుల చట్టం కూడా లేదు. లైసెన్స్‌డ్ సాఫ్ట్‌వేర్‌ను కొనసాగించేందుకు స్పష్టమైన మార్గదర్శకాలు కస్టమ్స్ కార్యాలయం వద్ద లేవు.

లూనా మరికొన్ని సాంప్రదాయిక విశ్వాసాలతో కూడా పోరాడవలసివచ్చింది. ఆ అంశాలన్నింటిపై ఆమె ఇలా చెబుతున్నారు...

"మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లను ఆర్థిక వ్యవస్థలో బలహీనమైన భాగస్వాములుగా పరిగణించడమే బంగ్లాదేశ్‌లో అతి పెద్ద సవాలు. ఇది పోటీ మార్కెట్. ఎక్కడ అవకాశాలున్నాయో గుర్తించి అక్కడ పోటీ పడి మనుగడ సాగించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి.

మహిళలకు ఇంటి నుంచే పని చేయగల హస్తకళలు, వ్యవసాయాధారిత అనుబంధ పరిశ్రమలు మాత్రమే సరైనవనే ఒక రకమైన ఆలోచనా ధోరణి సమాజంలో ఉంది. ఇది మహిళల వృద్ధికి అవరోధంగా నిలుస్తోంది. మహిళలు ఇంటి నుంచే పని చేసే మైక్రో ఎంటర్‌ప్రైజెస్ నుంచి వెలుపలికి వచ్చి ప్రధాన వ్యాపార స్రవంతిలో చేరడానికి ఇది అవరోధంగా ఉంది."

---

website: http://www.dohatec.com

ఆమె ఇంకా ఇలా అంటున్నారు. "పురుషాధిక్య సమాజంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు ఆమోదనీయత లేకపోవడం, వారి వృద్ధికి సరైన ప్రోత్సాహం లేకపోవడం బంగ్లాదేశ్ మహిళలు ఎదుర్కొంటున్న రెండో సవాలు. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు మద్దతు ఇవ్వగల అర్థవంతమైన, కొత్త బాటలో ఆర్థిక సహాయం అందించే వ్యవస్థ ఏర్పాటు కావలసిన అవసరం ఉంది. అలాగే శిక్షణ, వ్యాపారాభివృద్ధి, అంతర్జాతీయ నెట్‌వర్క్‌లు, మార్కెట్లతో అనుసంధానం కల్పించడానికి అవసరమైన ఆర్థికేతర మద్దతు వ్యవస్థ ఏర్పాటు కావడం కూడా చాలా అవసరం."

**సవాళ్ళు అధిగమించేందుకు వ్యూహాత్మక భాగస్వామ్యాలు**

తన కంపెనీ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు లూనా అంతర్జాతీయ ఐటి కంపెనీలతో చర్చించి కొన్నింటితో విజయవంతమైన వ్యూహాత్మక భాగస్వామ్యాలు ఏర్పరచుకున్నారు. ప్రస్తుతం దోహాటెక్ మైక్రోసాఫ్ట్‌తో గోల్డ్ పార్టనర్‌గాను, ఐబిఎం, ఇంటెల్ కంపెనీల పార్టనర్‌గాను ఉంది. వృత్తిపరంగా ఎదురయ్యే సవాళ్ళను అధిగమించేందుకు నెట్‌వర్కింగ్ విలువను ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. దానిపై ఆమె ఇలా అంటున్నారు. "20 సంవత్సరాలకు పైగా నేను అంతర్జాతీయ మార్కెట్‌లో అస్తిత్వాన్ని కొనసాగించగలుగుతున్నాను. ఐసిటి ప్రపంచమార్కెట్ అని, అక్కడే మనకి చక్కని ప్రయోజనాలు ఏర్పడతాయని గుర్తించిన నేను నా నెట్‌వర్క్ విస్తరించుకున్నాను. నేను వ్యాపారం ప్రారంభించే నాటికి సరైన మద్దతు ఇవ్వగల దేశీయ మార్కెట్ లేదు. మొత్తం వ్యాపారం అంతా విదేశీ మార్కెట్లతోనే నిర్వహించాను. ఉపయోగకరంగా ఉన్న అన్ని ప్రదర్శనల్లోను నేను పాల్గొన్నాను. నా దగ్గర ఏమి ఉన్నదో ప్రపంచానికి చూపించే అవకాశంతో పాటు ప్రపంచంలో ఇతరులు ఏమి చేస్తున్నారు, అందుబాటులో ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలేవి అన్న అవగాహన నా ఇంజనీర్లకు కలిగేందుకు అవకాశం కలిగింది."

ప్రస్తుతం లూనా బంగ్లాదేశ్ ప్రభుత్వంతో సన్నిహితంగా పని చేస్తున్నారు. వ్యాపారానుకూల, మెరుగైన అనుసంధానిత విధానాల రూపకల్పన, వ్యూహాత్మక అమలుపై ప్రభుత్వానికి సలహాలు అందిస్తున్నారు. ఆమె కృషికి గుర్తింపుగా పలు అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు. టెక్నాలజీ పరిశ్రమలో మహిళలకు మద్దతు ఇచ్చి ప్రోత్సహించేందుకు, మహిళల్లోని నైపుణ్యాలను అభివృద్ధి చేసి టెక్నాలజీ పరిశ్రమలోని ఇతర మహిళలతో నెట్‌వర్కింగ్ కల్పించే లక్ష్యంతో 'బంగ్లాదేశ్ విమెన్ ఇన్ టెక్నాలజీ' పేరిట ఒక సంస్థ ఏర్పాటు చేశారు.

ఎంటర్‌ప్రెన్యూర్లు కావాలన్న ఆసక్తి గల మహిళలకు లూనా ఇస్తున్న సందేశం ఇది..."ఎప్పుడూ మీరు నివశిస్తున్న సమాజంతో కలిసిపోయి ఉండండి. మీతో కలిసి పని చేసే వారిని, రిస్క్ తీసుకునేందుకు సిద్ధపడే వారిని మీరు గుర్తించగలుగుతారు. కలిసి పని చేస్తే మీరందరూ విజయవంతమైన మార్పు తీసుకురాగలుగుతారు. అద్దాల గోడలున్నాయని ఎప్పుడూ భయపడవద్దు. అవి బద్దలైపోయాయి, లేదా ఎప్పటికైనా బద్దలైపోతాయి. కలిసి పని చేయండి, నిర్ణయాత్మకంగా వ్యవహరించండి".

---

35. ESCAP, Enabling Enterpreneurship for Women's Economic Empowerment in Asia and Pacific, undated. Available from http:// www.unescap.org/resources/enabling-enterpreneurship-women's -economic-empowerment-asia-and-pacific.

### 3.4. సామర్థ్యాల అభివృద్ధి

#### 3.4.1. అవరోధాలు

మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు ఉన్నత విద్య, శిక్షణ, వృత్తిపరమైన అనుభవం పొందే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ప్రధానంగా వర్థమాన దేశాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. చాలా సందర్భాల్లో ప్రభుత్వం లేదా ప్రైవేటు సంస్థలు నిర్వహిస్తున్న సామర్థ్యాల అభివృద్ధి కార్యక్రమాలు సార్వత్రికంగా ఉంటున్నాయి. శిక్షణ ప్రక్రియలో మహిళల ప్రత్యేక అవసరాలు దృష్టిలో పెట్టుకోవడంలేదు. 35

**ఉదాహరణ :** వృత్తిపరమైన పోటీ సామర్థ్యంలో తాము భిన్న దశల్లో ఉంటాము గనుక, తమ వ్యాపారావసరాలు కూడా భిన్నంగా ఉంటాయి గనుక తమ కోసం భిన్న శ్రేణుల్లో సామర్థ్యాల నిర్మాణ కార్యక్రమాలు అమలుపరచాలని ఇండోనేసియాలో మహిళలు కోరుతున్నారు. ప్రారంభ స్థాయిలో మౌలికమైన బుక్ కీపింగ్ శిక్షణ నుంచి మరింత పరిణతి చెందిన మహిళా వ్యాపారవేత్తల్లో మరింత సంక్లిష్టమైన అకౌంటింగ్ విధానాల్లో శిక్షణకు అధికంగా డిమాండు ఉంది.

#### 3.4.2 సహాయకారులు

**మహిళలకు అనుకూలమైన సామర్థ్యాల అభివృద్ధి**

మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం కల్పించడంలో భాగంగా సామర్థ్యాల అభివృద్ధి కోసం ఒక వ్యూహం రూపొందించడం, వేదిక ఏర్పాటు చేయడం అత్యంత కీలకం. మహిళల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు, జీవితంలోని ఏ దశలో అయినా పోటీ సామర్థ్యం కలిగి ఉండేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి (ఉదాహరణకి., పాఠశాలలు, వృత్తివిద్యాసంస్థలు).

అదే సమయంలో వ్యవస్థీకృతమైన లింగవివక్షకు భిన్నమైన వాతావరణం అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకించి సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణిత శాస్త్రాల్లోను, వ్యాపార విద్యలోను సామర్థ్యాల అభివృద్ధికి కృషి జరగాలి.

ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతో పాటుగా ఇన్వెస్టర్లు కూడా మహిళల ప్రత్యేక అవసరాలను గుర్తించి వాటిని తీర్చేందుకు కృషి చేయడం అవసరం. ఇందులో భాగంగా మహిళల కోసమే ప్రత్యేకంగా సమాచార సర్వీసులు, సామర్థ్యాల అభివృద్ధి కార్యక్రమాలు, నెట్‌వర్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు కృషి జరగాలి.36

36. United Nations Conference on Trade and Development, Entrepreneurship Policy Framework and Implementation Guidance (New York and Geneva, 2012), p.41. Available from http:// www.unctad.org/en/PublicationsLibrary/diaeed2012d1_en.pdf.
37.International Labour Organization, The Enabling Environment For Women In Growth Enterprises In Mozambique: Assessment Report (2011). Available from http:// www.ilo.org/wcmsp5/groups/public/@ed_emp@emp_ent/@ifp_seed/documents/publication/wcms_184769.pdf.

**ఉదాహరణ:** నైజీరియాలో మహిళల ఆధ్వర్యంలో నడిచే చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్వహిస్తోంది. స్థానిక బ్యాంకులు, అంతర్జాతీయ ఆర్థిక సహాయ సంస్థ (ఐఎఫ్‌సి) ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా నైజీరియాలోని మహిళలు ఐఎఫ్‌సి మద్దతుతో కూడిన రుణసదుపాయం పొందడంతో పాటు స్థానిక ఆర్థిక సంస్థల నుంచి తమ కోసమే అభివృద్ధి చేసిన సామర్థ్యాల నిర్మాణ కార్యక్రమం మద్దతు కూడా పొందగలుగుతున్నారు. ఇప్పటివరకు 700 మందికి పైగా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఈ ప్రాజెక్టులో భాగంగా ఉన్నారు.

**లింగ సమానతకు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు సహాయపడే విద్యా ప్రణాళిక**

మహిళలకు విద్య అందించడం వల్ల వారు వృత్తిజీవితంలోను, ఎంటర్‌ప్రెన్యూర్లుగాను రాణించగలుగుతారు. అయితే వనరుల కొరత, కనాకష్టంగా ఉన్న ప్రణాళిక, పరిశ్రమకు, విద్యారంగానికి మధ్య అనుసంధానలోపం వంటివి వర్ధమాన దేశాల్లో విద్యావ్యవస్థలు ఎదుర్కొంటున్న పెను సవాళ్ళు. విద్యాయంత్రాంగం అంతా అందరికీ సమానావకాశాలు అందించేదిగాను, లింగవివక్ష లేనిదిగాను, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు మద్దతు ఇచ్చేదిగాను ఉండాలంటే ఈ దిగువ చర్యలు తీసుకోవడం చాలా అవసరం.

- ఏ దేశంలో అయినా విద్యా ప్రణాళిక ప్రాధాన్యత మహిళలతో సహా సమాజంలో నిరాదరణకు గురవుతున్న వర్గాలకు నాణ్యమైన విద్యను అందించేదిగా ఉండాలి. మహిళలు విద్య అభ్యసించేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం, విద్యారంగంతో సంబంధం ఉన్న వారు కృషి చేయాలి. 37
- సాధారణ పాఠ్యాంశాల్లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కూడా భాగంగా ఉండాలి. అభ్యాసకులకు శిక్షణ వసతులు కూడా అందుబాటులో ఉండాలి. ఇలాంటి ప్రయత్నం విజయవంతం కావాలంటే పరిశ్రమ-విద్యారంగం-సమాజ భాగస్వామ్యం అత్యంత కీలకం.

**ఉదాహరణ :** సెకండరీ విద్యాభ్యాసం చేస్తున్న బాలబాలికలకు ప్రత్యేకించి వర్ధమాన దేశాల్లోని వారి కోసం ఐక్యరాజ్యసమితి పారిశ్రామికాభివృద్ధి సంస్థ (యునిడో) ఒక ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ విద్యాప్రణాళికను రూపొందించింది. తరగతిగదిలో బోధనను, పారిశ్రామిక భాగస్వామ్యాన్ని, ప్రాక్టికల్ శిక్షణను మిళితం చేస్తూ 2001 సంవత్సరంలో ఉగాండాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉగాండాలో ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో తదుపరి దశలో ఈ కార్యక్రమాన్ని తైమర్ లెస్టే, అంగోలా, మొజాంబిక్, రువాండా, టాంజానియాలకు విస్తరించారు. 2006 నుంచి 2009 సంవత్సరాల మధ్య కాలంలో ఇది 1397 పాఠశాలలకు విస్తరించింది. 4,16,000 మంది విద్యార్థులు ఇందులో భాగస్వాములుగా ఉన్నారు. 38

38. United Nations Industrial Development Organization, "Empowering Women: Fostering Enterpreneurship", undated. Available from https://www.unido.org/fileadmini/user_media_upgrade/we3_do/Topics/Women_and_Youth/Brochure_low_resolution.pdf

### తెలుసుకోవాల్సిన, చేయాల్సిన అంశాలు...

మార్గదర్శకత్వం వహిస్తున్నవారి వైపు నుంచి, వ్యక్తిగతంగాను మీరు పరిశీలించాల్సిన అంశాలు:

- మీ దేశంలోని సాధారణ విద్యాప్రణాళికలో ఏ స్థాయిలో అయినా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు స్థానం కల్పించారా?
- ప్రభుత్వం కాకుండా ఏ ఇతర సంస్థ అయినా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ విభాగంలో సామర్థ్యాల విస్తరణకు ఏదైనా కార్యక్రమం అమలుపరుస్తోందా?

### మిమ్మల్ని మీరే పరీక్షించుకోండి...

- మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఎదుర్కొంటున్న అవరోధాలేమిటి, వారికి సహాయకారిగా ఉన్న అంశాలేమిటి?
- విధానాల రూపకల్పన, నియంత్రణా వాతావరణం మహిళా పారిశ్రామికులకు ఏ విధంగా సహాయకారిగా ఉంటుంది?
- తమ వెంచర్లకు ఆర్థిక సహాయం, రుణాలు అందుకునే విషయంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఎదుర్కొంటున్న సవాళ్ళేమిటి?

### కీలక సందేశాలు

- ఏ మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ అయినా వ్యాపార వెంచర్‌లో విజయం సాధించాలంటే ఆమె నివశిస్తున్న సమాజం, సంస్కృతి, ఆ దేశంలోని నియంత్రణా యంత్రాంగం, ఆర్థిక సహాయం, రుణ లభ్యత స్థాయి అన్నీ ప్రధానమే.
- విధాన రూపకల్పనకు, అమలుకు మధ్య సమన్వయం అవసరం. సామాజిక నియమాలు, ఆర్థిక సంస్థలు, సామర్థ్యాల అభివృద్ధి చొరవలు అన్నీ న్యాయవ్యవస్థలోని నిబంధనలకు అనుసంధానమై ఉండాలి. ఇలాంటి అనుసంధానత లేకపోతే మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల పట్ల వివక్షకు అవకాశం కలుగుతుంది.

## IV. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు ఐసిటి

వ్యాపారాల నిర్వహణ, పోటీ సామర్థ్యాలకు అవసరమైన పనిముట్లను ఐసిటి అందుబాటులోకి తెస్తుంది. వ్యాపారాల్లో ఐసిటిని ఉపయోగించడం వల్ల కాలం ఆదా కావడంతో పాటు దూరం కూడా తగ్గుతుంది. కొత్త సమాచారం, మార్కెట్ల అనుసంధానం ఏర్పడుతుంది. మారుమూల ప్రాంతాల్లోని ప్రజలతో కూడా అనుసంధానం కలుగుతుంది. లావాదేవీల వ్యయాలు తగ్గుతాయి. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు కొన్ని సవాళ్ళను అధిగమించడానికి ఐసిటి సహాయకారిగా ఉంటుంది. అలాగే (వారు పోషించే బహుముఖీన పాత్రలు, బాధ్యతలు) సామాజిక ప్రతిష్ఠ, భౌతిక చలనశీలత పరిమితులు, ఆర్థిక సహాయం, విద్య, నైపుణ్యాల శిక్షణ, సమాచారం వంటి నిరోధకాలను కూడా మహిళలు అధిగమించగలుగుతారు. తమకు అనుకూలమైన మార్కెట్లకు సంబంధించిన సమాచారం కూడా అందుకోగలుగుతారు.

**తెలుసుకోవాల్సిన, చేయాల్సిన అంశాలు...**

మార్గదర్శకత్వం వహిస్తున్నవారి వైపు నుంచి, వ్యక్తిగతంగాను మీరు పరిశీలించాల్సిన అంశాలు:

- ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో ఐసిటి పాత్రపై మీ అంచనాలేమిటో రాసిపెట్టుకోండి.
- మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు ఐసిటి ఇచ్చే మద్దతు ఏమిటి?
- పురుషులు, మహిళల్లో ఐసిటి వినియోగంపై మీ ప్రభుత్వం లేదా రెగ్యులేటర్లు గణాంకాలు సేకరించారా?

**అధ్యయన ఫలితం...**

### 3. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు ఐసిటి మద్దతుపై అవగాహన

#### 4.1. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు మద్దతు ఇచ్చే వేదికగా ఐసిటి

ఎంటర్‌ప్రెన్యూర్లు ప్రత్యేకించి మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఐసిటిని ఒక సాధనంగా ఉపయోగించుకోవడం వల్ల లబ్ధి పొందగలుగుతారు. కమ్యూనికేషన్లు, వ్యాపారాభివృద్ధి, ఆర్థిక సహాయ లభ్యత, ఆరోగ్యం, విద్య రంగాలకు సంబంధించిన కార్యకలాపాల్లో ఐసిటిని చక్కగా ఉపయోగించుకోవచ్చు. ఆన్‌లైన్ వేదికల ద్వారా మహిళలు తమ వ్యాపారాలను విస్తరించుకోగలుగుతారు.

**తెలుసుకోవాల్సిన, చేయాల్సిన అంశాలు...**

వ్యాపారాల వృద్ధికి, సమర్థతను పెంచుకోవడానికి మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఐసిటిని ప్రత్యేకించి మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్నెట్‌ను విశేషంగా ఉపయోగించుకుంటున్నారు. ఉదాహరణకి ఫిలిప్పీన్స్‌లోని శారీ-శారీ స్టోర్ల (లేదా జనావాస ప్రాంతాల్లోని వస్తు విక్రయ స్టోర్లు) యజమానులు వ్యాపారాభివృద్ధికి ఐసిటిని విస్తృతంగా ఉపయోగించుకుంటున్నారు. ఐసిటి వినియోగంలో తన అనుభవాన్ని తెలియచేసిన ఒక స్టోర్ మహిళా యజమాని మాటలు https://youtube.com/watch?v=LVBsX9kaj6U. వీడియోలో చూడండి. మీ వ్యాపారాలకు ఐసిటి ఇచ్చే మద్దతు ఏమిటో తెలుసుకోండి.

### 4.1.1. ఆర్థిక సహాయం లభ్యతలో ఐసిటి

**మొబైల్ బ్యాంకింగ్**

సూక్ష్మ, స్థూల స్థాయిలు రెండింటిలోనూ ఎంటర్‌ప్రెన్యూర్లకు మరింత అధికంగా ఆర్థిక సహాయం అందుబాటులోకి తేవడంలో ఐసిటి సమర్థవంతమైన సాధనంగా నిలిచింది. వ్యాపారాల నిర్వహణలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు సార్వత్రికమైన లింగపరమైన సవాలును ఎదుర్కొంటున్నారు. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు (ప్రత్యేకించి అభివృద్ధిపథంలో ఉన్న ప్రాంతాల్లోని వారికి) ఆర్థిక సహాయం అందడం అనేది ఒక పెనుసవాలుగానే ఉంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఐసిటి చక్కని అవకాశాలు ముందుకు తెచ్చింది. మొబైల్ ఫోన్ల వినియోగం గణనీయంగా పెరిగిన నేపథ్యంలో నగదు డిపాజిట్లు, ఉపసంహరణలు, చెల్లింపులు, బిల్లు చెల్లింపులకు, మైక్రో క్రెడిట్ అవసరాలకు మొబైల్ బ్యాంకింగ్ అందుబాటులోకి వచ్చింది. మొబైల్ ఆధారిత సేవల్లో పరివర్తిత మార్పు గోచరం అయింది. మొబైల్ బ్యాంకింగ్ రుణాలు, పెట్టుబడులు, రోజువారీ ఆదాయాలు, ఇంకా ఎన్నో ఆర్థిక కార్యకలాపాలను మహిళలకు తేలిక చేసింది.

**ఉదాహరణ** : కెన్యాలో 2007 సంవత్సరంలో ప్రారంభించిన ఎం-పెసా మొబైల్ బ్యాంకింగ్‌కు చక్కని ఉదాహరణ.2013 సంవత్సరం నాటికి 237 మిలియన్ ప్రజలు వ్యక్తిగత లావాదేవీలకు ఎం-పెసాను వినియోగించారు. జిడిపిలో 43 శాతం కార్యకలాపాలు ఎం-పెసా ఆధారంగానే జరిగాయి.[39] మొబైల్ ఫోన్ల ఆధారంగా పరస్పరం నగదు బదిలీ, సరఫరాదారులకు చెల్లింపులు చేయడం వంటి కార్యకలాపాల వల్ల వేలాది చిన్న వ్యాపారాలు ప్రారంభమయ్యాయి. ఈ ఎం-పెసా విజయవంతం కావడం వల్ల ఇతర దేశాలు కూడా మొబైల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తెచ్చాయి. ఫిలిప్పీన్స్‌కు చెందిన స్మార్ట్ మనీ ప్రపంచవ్యాప్తంగా వినియోగదారుల సంఖ్యాపరంగా (8.5 మిలియన్ యూజర్లతో ఎం-పెసా తర్వాత) రెండో పెద్ద చెల్లింపుల విధానంగా నిలిచింది. ఫిలిప్పీన్స్ వలసవాద మహిళలు దాని యూజర్లలో అధిక సంఖ్యలో ఉన్నారు. ఇంటి చెల్లింపులకు వారు స్మార్ట్ మనీని చక్కగా ఉపయోగించుకుంటున్నారు.[40] మొబైల్ బ్యాంకింగ్‌లో మరో చక్కని విజయగాథ క్విక్ క్యాష్. కోటి డి ఐవరీకి చెందిన మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ పాట్రీషియా జౌండి యావో దీన్ని ప్రారంభించారు. (కేస్ స్టడీ 3 చూడండి)

---

39. Daniel Runde, Mpesa and Rise of the Global Mobile Money Market", Forbes, 12 August 2015. Available from http://www.forbes.com/sites/danielrunde/2015/08/12m-pesa-and-the-rise-of-the-global-mobile-money-market/.
40. ESCAP, Fostering Women's enterprenuership in ASEAN: Transforming prospects, transforming societies (Bangkok, 2016)
41. Quickcash. Available from http://quickcashci.com/v2/index.php/en/,International Labour Organization,"Women Enterpreneurs:From Market seller to managing director in Cote d'Ivoire",16March2015. Available from http://www.ilo.org/global/about-the-ilo/newsroom/fa
eatures/WCMS_346457/lang-en/index,html, and La Redaction, "Business competetion: Ivorian Zoundi Patricia rewarded for her QUICKCASH project, Africa Top Success, 29 April 2014. Available from http://www.africatopsuccess.com/en.2014/04/29/business-competetion-ivorian-zoundi-patricia-rewarded-for-her-quickcash-project/.

### కేస్‌స్టడీ 3

**ఐసిటి ఆధారంగా త్వరిత ఫైనాన్సింగ్**

పాట్రీసియా జౌండి యావో కోటి డి ఐవరీకి చెందిన మహిళ. క్విక్ క్యాష్ వ్యవస్థాపకురాలు. ఆఫ్రికాలో నగదులావాదేవీలు సులభతరం చేయడానికి ఆమె ఈ సంస్థను 2010లో ప్రారంభించారు.

**క్విక్‌క్యాష్‌కు స్ఫూర్తి**

తన తల్లి స్ఫూర్తితో జౌండి యావో వ్యాపారంలో తొలి అడుగులు వేశారు. ఆమె ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న రోజుల్లో సెలవు దినాల్లో కోటి డి ఐవరీకి చెందిన గ్రామీణ ప్రాంతాలకు తల్లితో కలిసి వెళ్ళి వస్తువులు విక్రయించడం ద్వారా వ్యాపారంలో ఓనమాలు నేర్చుకున్నారు. ఫ్రూట్ జ్యూస్‌లు (అల్లం, చింత), ప్లాస్టిక్ బకెట్లు, పిల్లల దుస్తులు, పాఠశాలల్లో ఉపయోగపడే వస్తువులు, ఫోన్‌కార్డులు ఆమె విక్రయించే వారు. తల్లి మరణించడంతో ఆ వ్యాపారాన్ని తానే నిర్వహించాలని జౌండి యావో నిర్ణయించారు. ఒక స్థానిక బ్యాంకుకు, ఒక బహుళజాతి సంస్థకు నగదుబదిలీ వ్యాపారం నిర్వహణలో తనకు సహాయపడాలని మూడు సంవత్సరాల తర్వాత ఆమెను మేనమామ కోరాడు. ఆ రకంగా నగదుబదిలీ కార్యకలాపాల్లో కూడా ప్రవేశం సాధించిన ఆమె అటువంటి సేవలు అందించేందుకు సొంతంగా ఒక కంపెనీనే ఏర్పాటు చేశారు.

**ఐసిటి పాత్ర**

అప్పటికి మార్కెట్‌లో ఉన్న నగదుబదిలీ సాధనాలన్నీ విద్యుత్ సదుపాయం గాని, ఇంటర్నెట్ అనుసంధానత గాని లేని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడవన్న విషయం ఆమె గుర్తించారు. ఆ సమస్యకు పరిష్కారం సాధించే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో నగదు బదిలీ కార్యకలాపాలు తేలిక చేయడానికి 2010 సంవత్సరంలో ఆమె క్విక్‌క్యాష్‌ను స్థాపించారు.

**సవాళ్ళు**

పాట్రీషియా చేతిలో చిల్లిగవ్వలేదు. నోటరీ ఫీజుకి కూడా ఆమె అప్పు తీసుకోవలసి వచ్చింది. అదెంత కష్టమైన వ్యవహారమో ఆమె మాటల్లోనే..."ఆఫీసు కోసం గది తీసుకునే ఆర్థిక స్తోమత కూడా మాకు లేదు. దాంతో ఇంటిలోని ఒక షెడ్ నుంచే పని చేయడం ప్రారంభించాం. నాకు వేతనం కూడా ఏదీ రావడంలేదన్న విషయం మీరు తెలుసుకోవాలి".

**ఆమె ఇంకా ఇలా చెబుతున్నారు...**

"కంపెనీ ప్రారంభించేందుకు నోటరీ ఫీజుకి కూడా నేను అప్పు చేసిన విషయం నాకు గుర్తుంది. 60 వేల సిఎఫ్ఏ ఫ్రాంక్‌లతో (సుమారు 100 అమెరికన్ డాలర్లు) నేను ఒక సెకండ్ హ్యాండ్ కంప్యూటర్, 10 వేల సిఎఫ్ఏ ఫ్రాంక్‌లతో (సుమారు 17 అమెరికన్ డాలర్లు) ఒక మొబైల్ ఫోన్ కొన్నాను."

మార్కెట్‌లో పెద్ద పోటీని ఈ సంస్థ తట్టుకోవాల్సివచ్చింది.

**ఐసిటి సొల్యూషన్ స్థానికీకరణ**

కంపెనీ నిర్వహణలోని పరిమితులను గుర్తించిన జౌండియావో, ఆమె టీమ్ కస్టమర్ బేస్‌ను విభజించి తీవ్రంగా నిర్లక్ష్యానికి గురవుతున్న గ్రామీణ ప్రజలు లక్ష్యంగా తమ వ్యాపార కార్యకలాపాలు చేపట్టారు. ఈ బాట పట్టడం ద్వారా ఆమె చక్కని వ్యాపార విధానాలు అనుసరించారు. తన కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడానికి సన్నిహితంగా పని చేసే టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారు.

"అవసరమైన పరికరాలేవీ లేకుండా కేవలం ప్రయత్నంతో విజయం సాధ్యం కాదు. అక్కడే విద్య ప్రాధాన్యత కనిపిస్తుంది" అని ఆమె అన్నారు.

ప్రస్తుతం ఆమె కంపెనీ పురోగమన పథంలో ఉంది. ఆఫ్రికా అంతటికీ కార్యకలాపాలు విస్తరించే ప్రయత్నంలో ఉన్నారు.

2014 సంవత్సరంలో కోటి డి ఐవరీకి చెందిన జనరల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ జౌండియావోకు 10 మిలియన్ సిఎఫ్ఏ ఫ్రాంకులు (సుమారు 17 వేల అమెరికన్ డాలర్లు) ఆర్థిక సహాయం అందించింది. తదుపరి మీడియాలో చక్కని ప్రచారం కూడా లభించడంతో ఇతర కంపెనీల నుంచి కూడా నిధులు అందుబాటులోకి వచ్చాయి. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో విజయవంతమైన కేసుగా అంతర్జాతీయ కార్మిక సంస్థ గుర్తింపు సైతం లభించింది.

**క్రౌడ్‌ఫండింగ్**

సామాజిక, ఆర్థిక హోదా, భౌగోళిక అంశాలతో సంబంధం లేకుండా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు అందుబాటులో ఉన్న మరో చక్కని అవకాశం క్రౌడ్‌ఫండింగ్. ప్రస్తుత సమాచార అనుసంధానిత ప్రపంచంలో క్రౌడ్‌ఫండింగ్‌కు బహుళ ప్రాచుర్యం లభించడంతో పాటు అందరికీ అందుబాటులోకి వచ్చింది. ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న వివిధ క్రౌడ్‌ఫండింగ్ వేదికల ద్వారా ఎంటర్‌ప్రెన్యూర్లు నవ్యతతో కూడిన తమ వ్యాపార ఆలోచనలను ప్రపంచంలోని ఆన్‌లైన్ కమ్యూనిటీ ముందు పెట్టి తమ ఆలోచనలు ఆచరణీయం చేసేందుకు ఆర్థిక సహాయం కోరగలుగుతున్నారు. సాంప్రదాయికంగా యజమానులు, బంధువులు, వెంచర్ కాపిటలిస్టుల నుంచి నిధుల సమీకరణకు భిన్నంగా ఆర్థికంగా స్థితిమంతులైన కొందరు అందించే నిధులన్నీ కూడగట్టి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు ఆపన్నహస్తం అందించగల సామర్థ్యం క్రౌడ్‌ఫండింగ్‌కు ఉంది.

సాధారణంగా వ్యాపారాలకు పెట్టుబడులు సమీకరించుకోవడంలో మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాతావరణంలో వారి విజయానికి క్రౌడ్‌ఫండింగ్ ఎంతగానో దోహదపడుతోంది. కొన్ని అంతర్జాతీయ క్రౌడ్‌ఫండింగ్ సైట్ల ద్వారా తమ ఫండ్ సమీకరణ లక్ష్యాలు సాధించడంలో పురుషులతో పోల్చితే మహిళలే

---

42. Chris Tyrrel, "Crowdfunding is Changing the Female Enterpreneurial Landscape", Crowdfund Insider, 15 July 2015. Available from http://www.crowdfundinsider.com/2015/07/71191-crowdfunding-is-changing-the-female-enterpreneurial-landscape/.
43. Geri Stengel, "Ensuring Equity Crowdfunding Lives Up to Its Promise for Women Enterpreneurs", Turnstone, 6 May 2015. Available from http://myturnstone.com/blog/ensuring-equity-crowdfunding--lives-promise-women-enterpreneurs/.

ముందువరుసలో ఉన్నారు.42 ఇతర సైట్లలో కూడా నిధుల సమీకరణలో మహిళలు పురుషులతో సమ ఉజ్జీగా ఉన్నారు. పురుషులతో పోల్చితే మహిళలే తమ వ్యాపార ఆలోచనలను ఫండింగ్ చేసే వారి ముందు చక్కగా ఆవిష్కరించగలుగుతున్నారని, అందుకే వారు తమ లక్ష్యాలకు దీటుగా నిధులు సమీకరించుకోగలుగుతున్నారని బర్కిలీ-హాస్ స్కూల్ ఆఫ్ బిజినెస్, కెల్లాగ్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పేర్కొన్నాయి. 43

**ఉదాహరణ:** జపాన్‌లో క్రౌడ్‌ఫండింగ్ మహిళల్లో చక్కని ప్రాచుర్యం పొందింది. 2014, 2015 మధ్యలో వ్యాపార వెంచర్లకు నిధుల కోసం ప్రయత్నించే మహిళల సంఖ్య 50 శాతం వరకు పెరిగింది. మహిళలు ఆవిష్కరించిన వ్యాపార వెంచర్లలో కెఫేలు, కమ్యూనిటీ స్కూళ్ళు, మెడికల్ డివైస్‌లు, ప్రత్యామ్నాయ ఇంధన సొల్యూషన్లు ఉన్నాయని రెడీఫర్ సైట్ తెలియచేసింది. 44

### 4.1.2. వ్యాపార కమ్యూనికేషన్‌కు ఐసిటి

అందుబాటులో ఉన్న ఐసిటి ఆధారిత ఉపకరణాలు, సొల్యూషన్లలో మహిళల్లో ప్రత్యేకించి మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లలో మొబైల్ ఫోన్లు బహుళ ప్రాచుర్యం పొందాయి. ప్రపంచవ్యాప్తంగా స్థిర ఇంటర్నెట్ కన్నా మొబైల్ ఫోన్లనే అధిక శాతం మంది మహిళలు విరివిగా ఉపయోగిస్తున్నారు. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు తాము అందించే సేవల విషయంలో కస్టమర్లతో సంప్రదించేందుకు, వారి వ్యాపారాలు చురుగ్గా సాగడానికి, కస్టమర్ల అవసరాలకు మరింత దీటుగా ఉండేందుకు ఐసిటి సహాయకారిగా ఉంది. సామాజిక నెట్‌వర్క్ విస్తరణ, వృత్తిపరమైన సామర్థ్యాల విస్తరణకు ఐసిటి ఉపయోగకారిగా నిలుస్తుంది. అలాగే ఇంటర్నెట్ ద్వారా నైపుణ్యాలు పెంచుకోవచ్చు. సోషల్ మీడియా, బిజినెస్ హాట్‌లైన్లు, ఇతర సామాజిక వేదికలు సమాచారాన్ని ఇతరులతో పంచుకునేందుకు, మెంటరింగ్‌కు, నెట్‌వర్కింగ్‌కు ఐసిటి చక్కని అవకాశం కల్పిస్తోంది. అయితే పురుషులు, మహిళల్లో ఐసిటి వినియోగానికి సంబంధించి వేర్వేరుగా గణాంకాలు లేకపోవడం వల్ల విధానకర్తలు, ఇన్వెస్టర్లు, ఐసిటి సేవలు, అప్లికేషన్లు అందించే వారికి మహిళల ఐసిటి ధోరణులు, జీవితంలో సానుకూలమైన మార్పు కోసం వారు ఎంత సమర్థవంతంగా ఐసిటిని ఉపయోగించుకుంటున్నారనే అంశంపై సరైన అవగాహన కలగడంలేదు.

### 4.1.3. రాజకీయ భాగస్వామ్యానికి ఐసిటి

పలు దేశాల్లోని ప్రభుత్వాలు జాతీయ ఇ గవర్నెన్స్ కార్యక్రమాల ద్వారా ఐసిటి, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ల వినియోగదారులతో అనుసంధానం అవుతున్నాయి. కొన్ని దేశాల్లో ప్రభుత్వాలు మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లను ప్రభుత్వాధికారులతో అనుసంధానం చేయడానికి, పరస్పరం అనుసంధానం కావడానికి ఆన్‌లైన్ వేదికలు కూడా ఏర్పాటు చేశాయి. దీని వల్ల మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు విధానపరమైన వేదికలకు చేరువ కావడంతో పాటు

44. Leo Lewis, Female Enterpreneurs flock to crowdfunding site in Japan, Financial Times, 8 January 2016. Available from http://www.ft.com/cms/s/0/626d6dc-b531-11e5-8358-9a82b43f6b2f.html#ixzz473PdvzyE.

ప్రభుత్వ చొరవల్లో భాగస్వాములయ్యే అవకాశం ఏర్పడింది. అయితే ఆసియా, పసిఫిక్ ప్రాంతంలో ఇప్పటికీ మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఆన్‌లైన్ వేదికల్లో చురుకైన భాగస్వాములు కావడంలేదు.

### 4.2. ఐసిటి ఆధారిత వ్యాపార సంస్థలు

కొత్త వ్యాపార నమూనాలు తయారుచేసుకోవడంలోను, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో నవ్య ధోరణులు అనుసరించడంలోను ఐసిటి ఆధారిత పరిశ్రమలు ముందువరుసలో నిలిచాయి. ప్రపంచబ్యాంకు ఇటీవల మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై విడుదల చేసిన నివేదికలో ఐసిటి ఆధారిత పరిశ్రమలను మూడుగా వర్గీకరించారు.

- హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, టెలికమ్యూనికేషన్ ఉత్పత్తులు తయారుచేసే పరిశ్రమలు
- డేటా ఎంట్రీ, బిజినెస్ సర్వీసులు, సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు, ఇ లెర్నింగ్ సర్వీసుల నిర్వహణకు ఐసిటిని ఉపయోగించుకునే ఐసిటి ఆధారిత పరిశ్రమలు
- కంప్యూటర్ శిక్షణ, కన్సల్టింగ్ వంటి ఐసిటికి మద్దతు ఇచ్చే సేవలందిస్తున్న సంస్థలు

**ఉదాహరణ:** మహిళల నిర్వహణలోని ఐసిటి ఆధారిత సంస్థలకు చక్కని ఉదాహరణ గ్రామీణ బ్యాంక్ విలేజ్ ఫోన్ ప్రాజెక్టు. ఆదాయం సమకూర్చే వెంచర్ల కోసం మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసుకునేందుకు విలేజ్ ఫోన్ ప్రాజెక్టు కింద గ్రామీణ మహిళలకు రుణాలందిస్తున్నారు. ఇండోనీసియా, రువాండా, ఉగాండాల్లో ఈ "విలేజ్ ఫోన్ లేడీ" నమూనా అద్భుతంగా విజయవంతం అయింది. బంగ్లాదేశ్‌లో అయితే ఈ ప్రాజెక్టు గ్రామీణ ప్రాంతాలకు మౌలిక కనెక్టివిటీ అందించడంతో పాటు వ్యవసాయం, ఆరోగ్యానికి సంబంధించిన సమాచార సర్వీసులు కూడా అందిస్తోంది.[46]

**తెలుసుకోవాల్సిన / చేయాల్సిన అంశాలు...**

మార్గదర్శకత్వం వహిస్తున్నవారి వైపు నుంచి, వ్యక్తిగతంగాను మీరు పరిశీలించాల్సిన అంశాలు:
- మీ కమ్యూనిటీ/దేశంలో మహిళలే నడుపుతున్న/నిర్వహిస్తున్న ఐసిటి ఆధారిత సంస్థలేవైనా ఉన్నాయా?
- అవును అయితే, ఏ రంగాల్లో ఉన్నాయి?
- మీ కమ్యూనిటీకి చెందిన మహిళల్లో ఈ సంస్థలు సానుకూలమైన మార్పును తీసుకువచ్చాయా?

---

45. World Bank, Female Entrepreneurship: Programme Guidelines and Case Studies. Available from http://siteresources.worldbank.org / EXTGENDER / Resources / Female Entrepreneurship ResourcePoint041113.pdf.
46. Grameen Bank, "Village Phones", 23 February 2012. Available from http://www.grameen-info.org/village-phones-2.

### 4.3. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు ఐసిటి వినియోగంలో అవరోధాలు

#### 4.3.1. విద్య లేకపోవడం

వినియోగదారుల విద్యా సామర్థ్యాలతో సంబంధం లేకుండా ఐసిటి సొల్యూషన్లు మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు సాధికారికత తెస్తున్నాయి. కాని మరింత సంక్లిష్టమైన ఐసిటి అప్లికేషన్ల విషయంలో (ఉదాహరణకి కస్టమైజ్ చేసిన మొబైల్ అప్లికేషన్ల అభివృద్ధి, ఆన్‌లైన్ ఇన్వెంటరీ నిర్వహణ) వినియోగదారులకు కనీస విద్య ఉండేలా చూసుకోవాలి. అయితే నిరక్షరాస్యులైన లేదా సరిపోయే విద్యార్హతలు లేని మహిళలకు ఇది ఒక పెనుసవాలే అవుతుంది. సైన్స్, టెక్నాల ఇంజనీరింగ్, గణితశాస్త్రాల్లో ప్రవేశం లేని వారు ఐసిటి ఆధారిత వ్యాపారాల్లో రాణించడం పెద్ద సవాలే. అందుకే ఐసిటిని సాధనం చేసుకుని నిర్వహించే వ్యాపారాల్లో పెట్టుబడి అవకాశాలు, ఆలోచనలు ఆవిష్కరించే సమయంలో ఐసిటిలోని అవకాశాలు పూర్తి స్థాయిలో వినియోగంలోకి వచ్చేందుకు కావలసిన నైపుణ్యాలు, సామర్థ్యాలపై దృష్టి పెట్టడం తప్పనిసరి.

#### 4.3.2. అందుబాటులో సవాళ్ళు

మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఐసిటిని వినియోగించుకోవాలంటే విద్యార్హతలు ఒక్కటే చాలవు. ఐసిటి మౌలిక వసతుల కల్పనకు, ఇంటర్నెట్ కనెక్టివిటీ ప్రత్యేకించి బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ అందరికీ అందుబాటు ధరల్లో సమానంగా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వ, ప్రయివేటు రంగాలు కృషి చేయాలి. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు తక్కువ ధరలకే అందుబాటులోకి వచ్చినా చక్కని నెట్‌వర్క్, వైఫై సదుపాయాల విస్తరణ లేకపోతే ఇంటర్నెట్, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వ్యవస్థల వినియోగం పరిమితంగానే ఉంటుంది.

#### 4.3.3. అనుసంధానం లేని అప్లికేషన్లు, సరైన సమాచారం లేకపోవడం లోటు

సమాచార సర్వీసులు, అప్లికేషన్ల విషయంలో అవసరమైన సమాచారం అందుబాటులో లేకపోవడం, స్థానిక భాషల్లో సమాచారం ఆన్‌లైన్‌లో లేకపోవడం మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఎదుర్కొంటున్న మరో పెద్ద సమస్య. ఐసిటి డెవలపర్లు సాంస్కృతికంగా ఆమోదనీయత గల, అందరికీ సమానంగా అందుబాటులో ఉండే, సురక్షితమైన, మహిళలు ఉపయోగించుకునేందుకు అనుకూలమైన సొల్యూషన్లు తయారుచేయకపోతే మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు వాటిని ఉపయోగించుకునేందుకు ముందుకు రారు. ఉదాహరణకి నిరక్షరాస్యులైన మహిళలకు వాయిస్ ఆధారిత సొల్యూషన్లు చాలా అవసరం.

**ఉదాహరణ** : భారత్‌లోని గుజరాత్‌లో స్థానిక వ్యవసాయదారుల నుంచి ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రాసెస్ చేసి విక్రయించే మహిళల నాయకత్వంలోని 1800 మంది మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు సభ్యులుగా ఉన్న ఒక సహకార సంఘం కోసం మొబైల్ యాప్ తయారుచేశారు. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల సమాచార అవసరాలపై పరిశోధన నిర్వహించి దాని ఆధారంగా ఈ యాప్‌ను రూపొందించారు. మహిళల్లో ఎక్కువ మంది మొబైల్

47. Tina James (ed.), Ronel Smith, John Roodt, Natasha Primo and Nina Evans, Women in the Information and Communication Technology Sector in South Africa, July 2006.

ఫోన్లు కలిగి ఉన్నారని ఆ పరిశోధనలో తేలింది. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు త్వరితగతిన ఎస్‌ఎంఎస్ ద్వారా త్వరితగతిన తమకు కావలసిన వస్తువులకు ఆర్డర్లు ఇచ్చేందుకు ఈ మొబైల్ యాప్ సహాయకారి అయింది. అంతకు ముందు వారు ఆర్డర్లు ఇచ్చేందుకు ఒకరోజు, ఆ ఆర్డర్లకు అనుగుణంగా తయారైన వస్తువులు తెచ్చుకునేందుకు మరో రోజు ప్రయాణాలు చేయడానికి చాలా సమయం వెచ్చించాల్సివచ్చేది. ఎన్ని ఆర్డర్లు వచ్చాయి, ఎన్ని అమ్మకాలు చోటు చేసుకున్నాయి, చెల్లింపుల బకాయిలకు సంబంధించిన పూర్తి సమాచారం ఈ మొబైల్ యాప్ ద్వారా వాస్తవిక దృక్పథంలో అందుబాటులోకి వస్తోంది.[48]

### 4.3.4. ఐసిటి వినియోగంలో భిన్న ధోరణులు

పురుషులతో పోల్చితే సాధారణంగా మహిళలకు వనరులు, హక్కులు కూడా తక్కువగా ఉంటాయి. దురదృష్టవశాన ఈ ఆచారం ఐసిటి వినియోగానికి కూడా విస్తరించింది. ఐసిటి ఆధారిత ఆర్థిక వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యం, మహిళల ఐసిటి వినియోగంలో కూడా లింగవివక్ష స్పష్టంగా కనిపిస్తోంది.[49] పురుషాధిక్య సామాజిక ఆచారాలు కూడా మహిళల ఐసిటి వినియోగంపై పరిమితుల విధింపునకు, మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పరిమితం చేసేందుకు, మహిళలపై దౌర్జన్యకాండకు కారణం అవుతున్నాయి.[50] మహిళల అవసరాలకు దీటుగా ఐసిటి సర్వీసులు, సమాచారం సిద్ధం చేయకపోతే వారు ఎదుర్కొంటున్న ఈ అసమానతలు కొనసాగుతూనే ఉంటాయి. లింగ వివక్షకు దారి తీస్తూనే ఉంటాయి.[51]

భారత్‌లో ఇంటర్నెట్ వినియోగంపై ఇటీవల జరిగిన అధ్యయనం[52] ప్రకారం: "పట్టణ పేదలు సాధారణంగాను, ప్రత్యేకించి మహిళల జీవితాల్లో ఇంటర్నెట్ వాస్తవిక పరివర్తన తీసుకురాలేకపోతోంది. సర్వేలో పాల్గొన్నవారిలో 98 శాతం మంది పురుషులు, 96 శాతం మంది మహిళలు ఫేస్‌బుక్ ఉపయోగిస్తున్నారు. కాని చాలా మంది మహిళా వినియోగదారులు ఇంటర్నెట్ వినియోగంలో మందకొడిగానే ఉన్నారు. వారు ఫేస్‌బుక్‌కే పరిమితమైపోయారు. తమకు ఏది అందుబాటులో ఉందో దాన్ని ఉపయోగించుకుంటున్నారు తప్పితే తమకు ఏది కావాలో నిర్వచించలేకపోతున్నారు."

ఫేస్‌బుక్ అందుబాటులో ఉన్నంత మాత్రాన నెట్‌వర్క్ విస్తరణ అద్భుతంగా ఉన్నదని గాని, మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు బాగా ఉపయోగపడుతోందని గాని చెప్పడానికి లేదని ఆ అధ్యయనం తేల్చింది. అంతే కాదు, పట్టణ పేదలు తమ అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు వీలుగా తమ ఆఫ్‌లైన్ నెట్‌వర్క్‌ను

48. Saloni Korlimarla, "The Difference an App Makes", Cherie Balir Foundation for Women, 5 April, 2016. Available from http://www.cherieblairfoundation.org/2016/04/05/the-difference-an-app.makes/.
49.United Nations Educational, Scientific and Cultural Organization, "Enhancement of Literacy in Afghanistan". Available from http://www.unesco.org/uil/litbase/?menu=4&programme-143, 2013.
50.Anitha Gurumutry and Nandini Chami, Gender Equality in the information Society: A Review of current literature and recommendations for policy and practice, March 2014.
51.Sarah Hussain and Melanie Beresford, "Paving the Pathway for Women's Empowerment? A Review of Information and Communication Technology Development in Bangladesh", Contemporary South Asia. vol.20, no 4 (Decemeber2012), pp.455-469.
52. WorldWideWeb Foundation, "The Internet as a game changer for India's marginalized women-going back to the 'Real Basics' 20 October 2015. Available from http://webfoundation.org/2015/10/India-Womens-Rights-online/.

విస్తరించుకునేందుకు ఇంటర్నెట్ ఉపయోగించుకోలేకపోతున్నారు. 17 శాతం మంది మహిళా, 28 శాతం మంది పురుష వినియోగదారులు మాత్రమే హక్కులు, ఆరోగ్యం, ప్రభుత్వ సేవలు, అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన సమాచారం ఆన్‌లైన్‌లో పొందడం కోసం ఇంటర్నెట్‌ను క్రియాశీలంగా వినియోగిస్తున్నారు.

### 4.3.5 ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ వేధింపులు

సామాజికంగా అమలులో ఉన్న అణచివేత విధానాలకు తోడుగా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఇతర మహిళా ఐసిటి వినియోగదారుల వలెనే సైబర్ వేధింపులు, ఆన్‌లైన్ దాడులు, సోషల్ మీడియా ద్వారా లైంగిక వేధింపులు, గోప్యతాపరమైన ఇబ్బందులు, గుర్తింపు చోరీ, ప్రతీకార పోర్నోగ్రఫీ వంటి దురాగతాలకు కూడా గురవుతున్నారు. పలు వర్థమాన దేశాల్లో ఇలాంటి దురాగతాల నుంచి వినియోగదారులకు రక్షణ కలిగించే వ్యవస్థ కూడా బలహీనంగా ఉండడం లేదా అసలు లేకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణం అవుతోంది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో డిజిటల్ హక్కుల ఫౌండేషన్[53] ప్రగతిశీలక కమ్యూనికేషన్ల అసోసియేషన్[54] వంటి సంస్థలు మహిళా నెటిజెన్ల డిజిటల్ భద్రతకు చురుగ్గా కృషి చేస్తున్నాయి. అయితే ప్రాంతీయంగా మాత్రం చట్టపరమైన సంస్కరణల పురోగతి మందకొడిగానే ఉంది.

## 4.4. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు ఐసిటిలో సహాయపడే అంశాలు

### 4.4.1. మానవ కోణం

మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లలో ఐసిటి ప్రాచుర్యం పొందడానికి మానవ సహకారం చాలా అవసరం. మహిళా సాధికారికతకు ఐసిటిని ఒక సాధనంగా ఉపయోగించుకునే క్రమంలో కొత్త టెక్నాలజీలపై వారిలో నమ్మకం పాదుగొల్పేందుకు, వారికి ఆ టెక్నాలజీలు పరిచయం చేయడానికి ప్రత్యేక నైపుణ్యాలు గల వారి సహాయం అవసరం. సామాజికంగాను/ ఆర్థికంగాను, రాజకీయంగాను/భౌగోళికంగాను నిరాదరణకు గురవుతున్న వర్గాల మహిళలకు ఐసిటి అందుబాటులోకి తేవాలన్న లక్ష్యసాధన కోసం కూడా మానవ సహాయం అవసరం. సాంప్రదాయికంగా ఐసిటి విభాగంలో పురుషాధిక్యమే అధికంగా ఉంది. మహిళలకు వారికే అనుకూలమైన సురక్షితమైన ఐసిటి వాతావరణం అవసరం. ఇలాంటి వాతావరణం కల్పించడానికి, చక్కని బోధనకు ముందువరుసలో నిలిచి వారికి మార్గదర్శకం చేసే నిపుణుల సహకారం అవసరం అవుతుంది.

**ఉదాహరణ :** గ్రామీణ ప్రాంతాల్లో సమాచార సేవలందించేందుకు ఇన్ఫోలేడీస్‌కు బంగ్లాదేశ్‌కు చెందిన సామాజిక సంస్థ డినెట్ శిక్షణ ఇస్తోంది. రకరకాలు ఐసిటి పరికరాలు చేతిలో ఉన్న ఇన్ఫోలేడీస్ సైకిళ్ళపై మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ ఆరోగ్యం, విద్య, వ్యవసాయం వంటి విభాగాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందచేస్తున్నారు. అలాగే మహిళలకు కావలసిన సమాచారం అందిస్తూ వారు మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లుగా అవతరించేందుకు ఇన్ఫోలేడీస్ సహాయం చేస్తున్నారు. ఈ ఇన్ఫోలేడీస్‌పై సమాజంలో గౌరవం, విశ్వాసం ఉన్నాయి.55

---

53. http://digitalrightsfoundation.pkl.
54. Association of Progressive Communications, "End violence: Women's rights and safety online". Available from http://www.apc.org/en/projects/end-violence-womens-rights-and-safety-online.

### 4.4.2. ఐసిటి వినియోగానికి సురక్షితమైన ప్రదేశం

ఐసిటిలు తమ కస్టమర్లకు ఆన్‌లైన్‌లోను, ఆఫ్‌లైన్‌లోను కూడా సురక్షితమైన ప్రదేశాన్ని అందించగలుగుతున్నాయి. ముందుగానే చెప్పినట్టు సాంస్కృతిక నియమాలు, భద్రతాపరమైన అంశాలు మహిళల పురోగతికి అవరోధంగా నిలుస్తున్నాయి. అయితే ఐసిటిలు కొత్త సహకార బంధాల ఏర్పాటుకు, నవకల్పనలకు, వృద్ధికి అనుకూలంగా ఉండే సురక్షితమైన వాతావరణం కల్పించగలుగుతున్నాయి. ఈ ఐసిటిల ద్వారా మహిళలు మరింత శక్తివంతులై నెట్‌వర్కింగ్, కమ్యూనికేషన్ విభాగాల్లో అడుగు పెట్టడంతో పాటు తమ జీవనోపాధికి ఎంతో కీలకమైన వనరులు కూడా సమకూర్చుకోగలుగుతున్నారు.

**ఉదాహరణ** : ఆఫ్ఘనిస్తాన్‌లో వివక్షాపూర్వకమైన ఆచారాలు విద్య, ఆరోగ్య సర్వీసులు, ఉపాధి పొందడంలో మహిళలకు అవరోధంగా ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో ఇళ్ళే వారి పురోగతిని నిలువరించే కేంద్రాలుగా ఉంటున్నాయి. పెద్ద నగరాల్లో కేవలం మహిళలు మాత్రమే నడిపే సైబర్ కేఫ్‌లు నిర్వహిస్తున్నారు. ఆఫ్ఘన్ మహిళలు తమకు తాము అభిప్రాయాలు పంచుకునే ఆన్‌లైన్ వేదికలు కూడా ఏర్పాటు చేసి సొంత వ్యాపారాలు ప్రారంభించుకునేందుకు వీలు కలిగిస్తున్నారు. ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్‌లో మహిళల నిర్వహణలోని పలు ఇ కామర్స్ సైట్‌లు కూడా ఉన్నాయి.[56]

### 4.4.3. సహాయకారిగా నిలిచే విధాన, నియంత్రగా వాతావరణం

ఐసిటి మాధ్యమంగా మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించేందుకు, వారి సుస్థిర వృద్ధికి సానుకూలమైన విధాన, రెగ్యులేటరీ వాతావరణం చాలా అవసరం. కార్మిక చట్టాలు, వ్యాపార రిజిస్ట్రేషన్లు, ప్రాపర్టీ మరియు వారసత్వ హక్కులు, కాపీరైట్, గోప్యత పరిరక్షణలకు అనుకూలమైన వాతావరణం ఏర్పాటు కావలసి ఉంది.

**ఉదాహరణ** : భారత్‌లో పౌర సమాజాలే నిర్వహించే కోర్టులు కొన్ని మహిళలు మొబైల్ ఫోన్లు వినియోగించడాన్ని నిరోధిస్తూ ఉత్తర్వులు జారీ చేశాయి. 2013 జనవరిలో సుప్రీంకోర్టు ఇలాంటి ఉత్తర్వులన్నీ చెల్లబోవని తీర్పు చెప్పింది. ముఖ్యంగా టెక్నాలజీ అందుకోవడం, అప్లికేషన్ శైశవ దశలో ఉన్న సమయంలో మహిళలు ఇంటర్నెట్, ఐసిటి అందుకునేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు, మహిళా సాధికారతకు ఇలాంటి మద్దతు చాలా కీలకం.

55. Infolady. Available from http://infolady.com.bd/.
56. S.N.Amin, V.Ganelopa, F.Hussain, S.Kaiser and M.Mostafa, "Impact of conducting gender research on the researchers in the context of Muslim communities in developing countries" In Journal Advances in Gender Research: Special Issue on "At the Centre: Feminism, Social Science and Knowledge. vol20., M.T.Segal,ed. (Emerald, USA, 2015).

### 4.4.4. అందుబాటులో అవకాశాలు, నవ్యత

ఐసిటి వ్యాపారాల లాభదాయకత, సమర్థతలనే కాదు ప్రభుత్వ ఔట్‌సోర్సింగ్, ఫ్రీలాన్సింగ్, మైక్రోవర్క్, సోషల్ ఔట్‌సోర్సింగ్‌కు (వాణిజ్య, సామాజిక బాధ్యతలకు దీటుగా) అవకాశాలను కూడా పెంచుతుంది.[57]

**ఉదాహరణ** : బంగ్లాదేశ్‌లో విద్యావంతులైన మహిళా వృత్తినిపుణుల్లో ఆన్‌లైన్ ఫ్రీలాన్సింగ్, మైక్రోవర్క్ చేసే వారికి బహుళ ప్రాచుర్యం ఉంది. 2010 చివరిలో ప్రారంభమైన ఈ ధోరణి పెరిగి ఇప్పుడు మహిళా వృత్తినిపుణుల్లో క్రమం తప్పకుండా ఫ్రీలాన్సర్లుగా పని చేసే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ విభాగంలోకి మొదట్లోనే ప్రవేశించిన కొందరు సొంత కంపెనీలు కూడా స్థాపించి క్లయింట్ల నుంచి వర్క్ ఆర్డర్లు తీసుకుని పనులు చేస్తున్నారు.

**చేయాల్సిన, తెలుసుకోవాల్సిన అంశాలు...**

మార్గదర్శకత్వం వహిస్తున్నవారి వైపు నుంచి, వ్యక్తిగతంగాను మీరు పరిశీలించాల్సిన అంశాలు:

- మీ ఉద్దేశం ప్రకారం మీ దేశంలో ఐసిటి విభాగంలో అందుబాటులోకి వస్తున్న అవకాశాలేమిటి?
- ఆన్‌లైన్‌లో పని చేస్తున్న మహిళా ఫ్రీలాన్సర్లున్నారా?

**మిమ్మల్ని మీరే పరీక్షించుకోండి...**

- ఐసిటి అంటే ఏమిటి?
- ఐసిటి మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు ఏ విధంగా సహాయకారి అవుతుంది?
- తమ కార్యకలాపాల్లో ఐసిటిని వినియోగించుకోవడంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఎదుర్కొంటున్న సవాళ్ళు ఏమిటి?

**కీలక సందేశాలు...**

- మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఐసిటిని తమకు అనుకూలమైన వేదికగా ఉపయోగించుకోవడంతో పాటు వ్యాపారాలకు అనుకూలమైన మాధ్యమంగా కూడా వాడుకోవచ్చు.
- శిక్షణ వసతులు తగినంతగా లేకపోవడం, అనుసంధానత లోపాలు, ఒకరితో ఒకరిని వేరు చేసే ప్రణాళికలు ఐసిటిని, మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల మధ్య సమన్వయానికి అవరోధాలుగా ఉన్నాయి.
- సమ్మిళిత ప్రాసెస్ డిజైన్, భాగస్వామ్య విధానాలు, కొత్త అన్వేషణలు మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు అవరోధాలను ఛేదించి వ్యాపారాల్లో విజయాలు సాధించేందుకు దోహదకారిగా ఉన్నాయి.

---

57. United Nations Conference on Trade and Development, Entrepreneurship Policy Framework and Implementation Guidance (New York and Geneva, 2012), Available from http:// www.unctad.org/en/PublicationsLibrary/ diaeed2012d1_en.pdf.
58. Asif Onik, "Netting the online money", New Age Youth, 8 November 2015. Available from http://youth.newagebd.net/ 1395/netting-the-online-money/.

## V. ముగింపు

ఈ మాడ్యూల్‌లో చర్చించినట్టుగా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మహిళల్లో సాధికారతను పెంచుతుంది. ఈ డిజిటల్ యుగంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు ఐసిటి ఆధారంగా నిలుస్తుంది. ఇందులో పొందుపరిచిన పలు ఉదాహరణలు, కేస్ స్టడీల ద్వారా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు -ఐసిటి ఏ విధంగా అనుకూల వాతావరణం కల్పిస్తుందో తెలుసుకున్నాం. అలాగే ఇందులో పొందుపరిచిన ఎక్సర్‌సైజులు ఈ విభాగంలోని భాగస్వాములు తమ కమ్యూనిటీల్లో ఐసిటి ప్రతిపత్తిని, ఆచరణలోని పలు అంశాలను తెలుసుకోగలిగేందుకు సహాయపడతాయి. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ ట్రాక్‌లోని - మాడ్యూల్ డబ్ల్యు 1: వ్యాపారాల ప్లానింగ్‌కు ఐసిటిని ఉపయోగించుకోవడం ఎలా, మాడ్యూల్ డబ్ల్యు2 : ఐసిటిని ఉపయోగించుకుని వ్యాపారాల నిర్వహణ గురించిన వివరాలు అందిస్తుంది. మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు తమ వ్యాపారాల్లో ఉపయోగించుకోగల ఆచరణీయమైన ఐసిటి ఉపకరణాలను కూడా తెలుపుతుంది.

# అనుబంధం

### ట్రెయినర్లకు సూచన

మాడ్యూల్ సి 2 :మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు సహాయక పాత్రలో ఐసిటి అనే ఈ మాడ్యూల్‌ను ఎంటర్‌ప్రెన్యూర్లు, విధానకర్తలతో సహా భిన్న రంగాలకు చెందిన వారినుద్దేశించి తయారుచేయడం జరిగింది. వివిధ దేశాల్లో నానాటికీ మారిపోయే పరిస్థితులు, మార్పులను కూడా పరిగణనలోకి తీసుకున్నాం. దీన్ని ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో కూడా ప్రెజెంట్ చేసే వెసులుబాటు ఉంది. దీన్ని వ్యక్తిగత హోదాలో ఎవరికి కావాలంటే వారు చదువుకోవచ్చు. గ్రూప్‌లుగాను అధ్యయనం చేయవచ్చు. అలాగే శిక్షణ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఉపయోగించవచ్చు. ఇందులో పాల్గొనే వారి నేపథ్యం, శిక్షణాకాలపరిమితిని బట్టి దీనిలోని కంటెంట్ ఎంత మేరకు ప్రెజెంట్ చేయవచ్చుననేది ఆధారపడి ఉంటుంది. ఈ మాడ్యూల్‌లోని కంటెంట్ ఎంత సమర్థవంతంగా ప్రెజెంట్ చేయవచ్చుననే విషయంలో ఈ దిగువ పొందుపరిచిన అంశాలు ట్రెయినర్లకు సూచనలు అందిస్తాయి.

### కంటెంట్ మరియు అనుసరించాల్సిన విధానం

మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఏ విధంగా మహిళల సంపూర్ణ సాధికారతకు ఉపయోగపడుతుంది, సమాచార సాకేంతిక పరిజ్ఞానాలను ఇటు బోధనా మాధ్యమాలుగాను, అటు మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు సహాయపడే సాధనాలుగాను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు అన్నది ఈ మాడ్యూల్ అన్వేషిస్తుంది.

మొదటి విభాగంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు సంబంధించిన కీలక సూత్రాలు పరిచయం చేయడంతో పాటు ఆసియా పసిఫిక్ ప్రాంతంలోను, ప్రపంచంలోను కూడా వర్తమాన తరానికి చెందిన మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు ఎవరున్నారు, మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు, అభివృద్ధికి, సాధికారికతకు అనుబంధం ఏమిటి అన్న అంశాలు చర్చించడం జరిగింది.

రెండో విభాగంలో సామాజికంగాను, సాంస్కృతికంగాను, విధానపరంగాను, నియంత్రణల పరంగాను, ఆర్థిక సహాయం, రుణపరపతి, సామర్థ్యాల అభివృద్ధిపరంగాను మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు ఎదురవుతున్న అవరోధాలేమిటి, సహాయకారిగా ఉంటున్న అంశాలేమిటి అన్నది చర్చించారు.

మూడో విభాగంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌కు మద్దతు ఇచ్చే శక్తిగా ఐసిటి పాత్ర, అందుకు సంబంధించిన సవాళ్ళు చర్చకు వచ్చాయి.

### ఎవరిని ఉద్దేశించినది...?

మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లు కావాలని ఆశపడుతున్న వారు, ఇప్పటికే ఎంటర్‌ప్రెన్యూర్లుగా పనులు ప్రారంభించిన వారు. కమ్యూనిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రాక్టీషనర్లు అందరూ ఈ మాడ్యూల్‌కు టార్గెట్ ఆడియెన్స్. అలాగే ప్రభుత్వంలో అభివృద్ధి కార్యకలాపాల కోసం రంగంలోకి దిగిన, కృషి చేస్తున్న మంత్రులు,

పార్లమెంటేరియన్లు, రాజకీయ నాయకులు, సీనియర్ ప్రభుత్వాధికారులు, వ్యూహాల రూపకర్తలు, విశ్లేషకులు కూడా టార్గెట్ ఆడియెన్స్‌లో ఉన్నారు. వీరు కాకుండా ప్రైవేటు రంగానికి చెందిన ఇన్వెస్టర్లు, ఐసిటి సేవలందిస్తున్న వారు, ఆయా రంగాలతో సంబంధం ఉన్న ఇతరులు కూడా టార్గెట్ ఆడియెన్స్‌గా ఉంటారు. ఈ మాడ్యూల్ పౌర సమాజానికి అంటే విద్యావేత్తలు, విద్యారంగం, పరిశోధనా రంగం, ప్రభుత్వేతర సంస్థలు, మహిళా సాధికారికత, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఐసిటి కోసం స్థానికంగాను, కమ్యూనిటీ స్థాయిలోను కృషి చేస్తున్న ఇతర వర్గాల వారికి కూడా ఈ మాడ్యూల్ ఉపయోగపడుతుంది.

మాడ్యూల్ సి2 ఎవరికి కావాలంటే వారు అన్వయించుకోదగినది. మహిళా సాధికారికతకు ఎదురవుతున్న సవాళ్ళు, అందుబాటులో ఉన్న అవకాశాలతో పాటు విజయవంతమైన ఎంటర్‌ప్రెన్యూర్ వెంచర్లు, ఐసిటిని వినియోగించుకునే అవకాశాలు ఎన్నో ఉండడం వంటివన్నీ ఈ మాడ్యూల్‌లో మనం చూడవచ్చు. ఎవరిని ఉద్దేశించి ఈ మాడ్యూల్ రూపొందించడం జరిగిందో వారందరికి సంబంధించిన కీలక సమాచారం దేశాలు, ప్రాంతాలవారీగా అందించడం జరిగింది. ఈ మాడ్యూల్‌లో సూచించిన వనరుల ఆధారంగా కొంత పరిశోధన, కొన్ని సంప్రదింపులు కూడా చేసి భిన్న వర్గాలకు చెందిన ఆడియెన్స్ కోసం మాడ్యూల్‌లో కొన్ని ఆచరణీయమైన మార్పులు చేసుకోవచ్చు.

**సెషన్ల నిర్మాణం**

ఆడియెన్స్ ఎవరు, అందుబాటులో ఉన్న కాలపరిమితి, స్థానిక స్థితిగతులను బట్టి ఈ మాడ్యూల్‌లోని అంశాలను ఆయా ఆడియెన్స్‌కు అనుగుణంగా నిర్మించుకోవచ్చు. భిన్న కాలపరిమితి గల సెషన్లలో ఏవేవి కవర్ చేయవచ్చుననేది దిగువ పొందుపరచడం జరిగింది. దేశం, ఆడియెన్స్ ఆధారంగా తమకు గల అవగాహన మేరకు ట్రెయినర్లు ఆచరణీయత ఆధారంగా సెషన్‌లో మార్పులు చేసుకోవచ్చు.

పరస్పరం సంప్రదించుకుంటూనే అభ్యాసం చేస్తున్న అనుభవం సముపార్జించడానికి అనువుగా మాడ్యూల్ సి2 ఉంటుంది. ఇందులో పాల్గొంటున్నవారందరూ చర్చల్లో పాల్గొని తమ వంతు పాత్ర పోషించవచ్చు. ఇది సరికొత్త టాపిక్ కావడం వల్ల కేస్‌స్టడీలు, వినియోగదారుల అనుభవాలకు సంబంధించిన సమాచార సేకరణకు అందరి భాగస్వామ్యం చాలా అవసరం.

**90 నిముషాల సెషన్‌కు...**

ఇది మాడ్యూల్‌కు సంబంధించిన ఒక అవగాహనను అందిస్తుంది. మీ వర్క్‌షాప్ కంటెంట్ నిర్మాణం కోసం ప్రతీ సెక్షన్‌లోని పరిచయ భాగాన్ని పరిశీలించండి. వర్క్‌షాప్‌లో పాల్గొంటున్న వారికి అవసరం అయిన అంశాలను ప్రధానంగా చర్చించండి. మాడ్యూల్‌లోని ఒక సెక్షన్‌పై కూడా మీరు దృష్టి సారించవచ్చు. ఉదాహరణకి మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కి అవరోధాలు, సహాయకారిగా నిలుస్తున్న అంశాలపై దృష్టి పెడుతున్నారనుకుంటే మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కి ప్రోత్సాహకంగా ఐసిటి పాత్రను ఎంచుకోవచ్చు.

భాగస్వాములు ఎంటర్‌ప్రెన్యూర్లయితే ట్రెయినర్లు ఎక్కువ సమయం ఈ దిగువ అంశాలకు వెచ్చించవచ్చు.

- మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు సంబంధించిన కేస్‌స్టడీలు
- ఐసిటి ఆధారిత నవధోరణులు (ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు ఉపయోగపడే పరికరాలు, అప్లికేషన్లు)

భాగస్వాములు పాలసీ రూపకర్తలయితే ట్రెయినర్లు అధిక సమయం ఈ దిగువ అంశాలకు వెచ్చించవచ్చు.

- విజయం సాధించిన మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల కేస్ స్టడీలు
- మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకు సంబంధించిన విధానాల రూపకల్పన, నియంత్రణ వాతావరణం
- విజయగాథలు, సవాళ్ళు
- అంతర్జాతీయ మరియు స్థానిక విధానాలు/నియంత్రణ ధోరణులు
- ఐసిటి పాత్ర

**మూడు గంటల సమావేశానికి..**

ముందుగా వివరించిన 90 నిముషాల సెషన్‌కు కొనసాగింపు ఇది. కొన్ని విభాగాలపై మరింత ఎక్కువ ఫోకస్ ఉంటుంది. ఇందులో పాల్గొంటున్న వారి నేపథ్యాన్ని బట్టి స్థూల మాడ్యూల్‌ను రూపొందించుకుని కొన్ని సెక్షన్లు, ఉపవిభాగాలపై దృష్టి పెట్టవచ్చు.

**మూడు గంటల సమావేశానికి రెండు 90 నిముషాల సెషన్లుగా విభజించవచ్చు.**

- మొదటి సెషన్‌లో మాడ్యూల్‌లోని ఒకటి, రెండు సెక్షన్లను తీసుకోవచ్చు. అందుకు సంబంధించిన కేస్‌స్టడీల చర్చలు, గ్రూప్ ఎక్సర్‌సైజ్‌లు, ఒక దేశం లేదా సమాజంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మానిటర్ అధ్యయన పత్రంలోని అంశాలపై చర్చలు చేపట్టడం చేయవచ్చు.

- రెండో సెషన్‌ను మాడ్యూల్‌లోని మూడో సెక్షన్‌పై నిర్వహించవచ్చు. అందుకు సంబంధించిన కేస్‌స్టడీలపై చర్చలు, గ్రూప్ ఎక్సర్‌సైజులు, ప్రాంతాలవారీగా ఎదురవుతున్న సవాళ్లు, అవకాశాలపై చర్చలు చేపట్టవచ్చు.

గ్రూప్ చర్చలకు సంబంధించిన అంశాల కోసం మాడ్యూల్‌లోని “ఎక్సర్‌సైజు” బాక్సులు చూడండి.

పాల్గొంటున్న వారి నేపథ్యాన్ని బట్టి ఎంపిక చేసుకునే కేస్‌స్టడీలు, గ్రూప్ ఎక్సర్‌సైజుల స్వభావం మారవచ్చు. పాల్గొంటున్న వారు ఎంటర్‌ప్రెన్యూర్లయితే మహిళల నాయకత్వంలోని ఎంటర్‌ప్రెన్యూర్ వ్యాపారాల విజయం, ఉపయోగించదగిన ఐసిటి అప్లికేషన్లపై దృష్టి పెట్టవచ్చు. అదే పాల్గొంటున్న వారు విధాన రూపకర్తలయితే ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్/ఐసిటి అప్లికేషన్లు, ఆచరణీయ విధానాల మధ్య గల అనుబంధాన్ని పరిశీలనలోకి తీసుకోవచ్చు.

**ఒక పూర్తి రోజు సెషన్‌కు...(ఆరు గంటల కాలపరిమితి)**

- ఉదయం సెషన్‌లో ప్రతీ ఒక్క విభాగంలోని అంశాలపై సింహావలోకనం చేసి వర్క్‌షాప్‌లో పాల్గొంటున్న భాగస్వాముల స్వభావాన్ని బట్టి ఎంపిక చేసిన సెక్షన్లపై దృష్టి పెట్టవచ్చు. మూడు గంటల సెషన్ వలెనే పాల్గొంటున్న వారు ఎంటర్‌ప్రెన్యూర్లయితే మాడ్యూల్‌లోని మూడు సెక్షన్లలో పొందుపరిచిన మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఐసిటి అప్లికేషన్లను పరిశీలనకు తీసుకోవచ్చు. పాల్గొంటున్న వారు విధాన రూపకర్తలయితే ప్రభుత్వ విధానాలు, నియంత్రణ విధానాలను పరిశీలనకు తీసుకోవచ్చు.

- మధ్యాహ్నం సెషన్‌లో కేస్‌స్టడీలు, వాటిపై వచ్చే ప్రశ్నావళి, పరస్పర భాగస్వామ్య అభ్యాసాలను పరిగణలోకి తీసుకోవచ్చు. ఎంటర్‌ప్రెన్యూర్ల నుంచి భాగస్వాములైన వారిని సమాజంలో ఎంటర్‌ప్రెన్యూర్ అనుకూల వాతావరణం ఏర్పాటులో ఎదురయ్యే సవాళ్ళు, అవకాశాలను గుర్తించాల్సిందిగా కోరవచ్చు. విధాన రూపకర్తలను సంబంధిత దేశంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ల ప్రోత్సాహానికి అమలులో ఉన్న విధానాలు, ఐసిటి ఉపకరణాలపై స్వాట్ (బలాబలాల విశ్లేషణ) అనాల్సిస్ చేయాల్సిందిగా కోరవచ్చు. అప్పటివరకు జరిగిన చర్చల ఆధారంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం, ఐసిటిల వినియోగంలో ఎదురవుతున్న సవాళ్ళపై ఉభయ వర్గాల ముఖాముఖి గోష్ఠి నిర్వహించవచ్చు.

- పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ల మధ్య గల విరామంలో బృందచర్చలు, ప్రాక్టికల్ అభ్యాసాలు కూడా నిర్వహించవచ్చు.

## మాడ్యూల్‌లో భాగస్వామ్యం సి2

స్వయంగా అధ్యయనం చేయడానికి, **"తరగతి గది"** అధ్యయనానికి అనుకూలంగా ఈ మాడ్యూల్‌ను డిజైన్ చేశారు. అందుకే మాడ్యూల్‌లోని ప్రతీ విభాగం బోధనానంతర ఫలితాలతో ప్రారంభమై కీలక అంశాల సింహావలోకనంతో ముగుస్తుంది. మాడ్యూల్ పూర్తయ్యే వరకు కూడా అభ్యాసకులు ఈ బోధనానంతర ఫలితాలు, కీలక అంశాల ఆధారంగా తమ పురోగతిని మదింపు చేసుకోవచ్చు. ప్రతీ సెక్షన్‌లోను చర్చకు తీసుకోవలసిన ప్రశ్నలు, వ్యక్తిగత అభ్యాసకులు, ట్రెయినర్లకు ప్రాక్టికల్ ఎక్సర్‌సైజులు ఉంటాయి. వీటి ఆధారంగా కంటెంట్‌ను తమకు అనుగుణంగా బెంచ్‌మార్క్ చేసుకోవడానికి, అందులో చర్చకు వచ్చిన అంశాలపై ఆలోచించడానికి వీలయ్యే విధంగా ఈ ప్రశ్నలు, అభ్యాసాలను నిర్మించడం జరిగింది.

**UN-APCICT/ESCAP**
United Nations Asian and Pacific Training Centre for Information
and Communication Technology for Development
5th Floor G-Tower, 175 Art center daero,
Yeonsu-gu, Incheon City, Republic of Korea

www.unapcict.org